నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy | మంగళవారం 03-11-2026 TUESDAY 03-11-2026 | సంపుటి: 15 Volume: 15 | సంచిక: 144 Issue : 144 | పేజీలు : 8 Page's: 8 | వెల: 3/- Rs: 3/-

మంచిమాట

కూరలో కారం ఎక్కువైతే తినడానికీ మాటలో వెటకారం ఎక్కువైతే వినడానికీ కష్టంగా ఉంటుంది.

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి..
అరాచకత్వాన్ని అంతం చేయాలి

- వరుస ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో ఉందని వ్యాఖ్యి
- అరాచక మార్గాల్లో అధికారం కోసం ప్రయత్నిస్తోందని ఆరోపణ
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు

తెలంగాణలో బీజేపీ సర్కారు రావాలా.



హైదరాబాద్: (నమస్తే హైదరాబాద్) : వరుస ఎన్నికల ఓటములతో కాంగ్రెస్ పార్టీ నైరాశ్యంలో కూరుకుపోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి రావడం సాధ్యం కాకపోవడంతో అరాచక మార్గాల ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కుట్రపూరిత ప్రయత్నాల నుంచి దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లోక్‌తంత్ర మిగతా 2లో...

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన,
ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం



హైదరాబాద్(నమస్తే హైదరాబాద్) : హైదరాబాద్‌ని పరిశుభ్రమైన, ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భాగ్యనగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరగాల్సిందేనని తేల్చిచెప్పారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మిగతా 2లో...

ఓట్ చోరీ జరిగితే రాహుల్,
రేవంత్ ఎలా గెలిచారు?



- కేరళలో కాంగ్రెస్ విజయాన్ని ప్రస్తావించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) : ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు.కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి మిగతా 2లో...

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత
ఏఐ, క్లౌడ్ శిక్షణ



హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్) : తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేదని.. రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లో శిక్షణ అందిస్తామని వెల్లడించారు.విద్యార్థులకు ఏఐ, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ మిగతా 2లో...

కరువు మండలాలు ప్రకటించడం తప్ప సహాయంపై
చేతులెత్తేసిన రేవంత్



వనపర్తి : రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రేవంత్ రెడ్డి కనీసం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. కరువు మండలాల ప్రకటనే తప్ప ఆర్థిక సహాయంగురించి చేతులెత్తేసారని దుయ్యబట్టారు. సోమవారం వనపర్తి జిల్లాలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, డాక్టర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మిగతా 2లో...

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు..
ఫేజ్-2కు రూ.150 కోట్లు

- మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్లు మంజూరు
- రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయింపు
- పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఫేజ్-2 అధ్యయనాలు, సర్వేలకు నిధుల వినియోగం



హైదరాబాద్:(నమస్తే హైదరాబాద్) : ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు మిగతా 2లో...

పశ్చిమాసియా సంక్షోభంలోనూ
భారత్ ఆర్థికవృద్ధి బలంగా ఉంది



న్యూ ఢిల్లీ : పశ్చిమాసియాలో సంక్షోభం కొనసాగుతున్నప్పటికీ, భారత్ ఆర్థిక వృద్ధి బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత పదేళ్లలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచుకోకపోయి ఉంటే మిగతా దేశాల కంటే భారత్ మరింత తీవ్రమైన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొని ఉండేదని పేర్కొన్నారు. దిల్లీలో ని భారత్ మండపంలో 'భారత్ రెన్యూవబుల్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో-2026'ను మోదీ ప్రారంభించారు. దేశంలో శిలాజ రహిత ఇంధన సామర్థ్యం 300 గిగావాట్లకు పైగా ఉందని, 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సౌర, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ ప్రపంచంలోనే టాప్-3 దేశాల్లో ఒకటిగా ఉందని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ రంగానికి సంబంధించి భారత్‌లో స్థిరమైన విధానాలు ఉన్నాయని, విదేశీ పెట్టుబడిదారులు మిగతా 2లో...

సర్ ఎఫెక్ట్-ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో
భారీగా తగ్గిన ఓటర్ల సంఖ్య



న్యూ ఢిల్లీ : వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గింది. ఎస్ఐఆర్ నిర్వహించిన తర్వాతే భారీగా ఓట్లు తగ్గడం గమనార్హం.వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గింది. సర్ పూర్తయిన తర్వాత ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, పంజాబ్, మణిపుర్ రాష్ట్రాల్లో ఓటర్ల సంఖ్య గరిష్ఠంగా 13.24 శాతం మేర తగ్గినట్లు ఈసీ తెలిపింది. సర్‌కు ముందు ఈ ఐదు రాష్ట్రాల్లో కలిపి 18.71 కోట్లు ఓటర్లు ఉండగా సర్ తర్వాత 16.43 కోట్ల ఓటర్లకు పడిపోయింది. ఒక్క ఉత్తర్‌ప్రదేశ్‌లోనే ఏకంగా 90 శాతం మంది ఓటర్లు తగ్గడం గమనార్హం. యూపీలో 15.44 కోట్లుగా ఉన్న ఓటర్ల సంఖ్య ఫైనల్ రోల్ నాటికి 13.40 కోట్లకు చేరింది. మిగిలిపోయిన ఓటర్లకు, జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన యువతకు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రస్తుతం జరుగుతున్న సర్ ప్రక్రియ ద్వారా మరో అవకాశం లభించనున్నట్లు ఈసీ తెలిపింది. మిగతా 2లో...

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..
2రిన భారీ బహిరంగ సభ

- కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు
- మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
- రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా మిగతా 2లో...

ఓబీసీ గణనపై తీర్మానం చేయండి

- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్
- జనగణనలో ఓబీసీ కులగణనపై తీర్మానం చేయాలని విజ్ఞప్తి
- ఆదివాసీల మతానికి ప్రత్యేక కాలమ్ చేర్చాలని సూచన



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్) : జాతీయ జనగణనలో ఓబీసీల కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు మిగతా 2లో...

28 జిల్లాల జెడ్పీ స్థానాలు
కూటమికే దక్కాలి..

నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి,(నమస్తే హైదరాబాద్) : కూటమి పార్టీల ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్య మంత్రి దిశా నిర్దేశం చేశారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ప్రశాంతంగా జరుగుతోన్న ఎన్నికలను చెడగొట్టాలని పులివెందులలో ప్రయత్నించారని విమర్శించారు. మిగతా 2లో...

జనరల్ న్యూస్

నమస్తే హైదరాబాద్ మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237

మంగళవారం 03-11-2026

సంపాదకీయం



డిజిటల్ బ్యాంకింగ్‌కు సైబర్ ముప్పు!

● ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం చోరీ.. ఎస్‌బీఐ డేటా డార్క్‌వెబ్‌లో ప్రత్యక్షం ● 3.75 లక్షల రికార్డుల పరిశీలనలో 3,897 రికార్డుల్లో వ్యక్తిగత వివరాలు.. బ్యాంకుల భద్రతపై పెరుగుతున్న ప్రశ్నలు

దేశంలో డిజిటల్ బ్యాంకింగ్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ నేరాలు, వ్యక్తిగత సమాచార చోరీలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. బ్యాంకింగ్ సేవలను సులభతరం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నప్పటికీ, ఖాతాదారుల సమాచార భద్రత మాత్రం సవాలుగా మారుతోంది. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఖాతాదారులకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం డార్క్‌వెబ్‌లో బయటపడినట్లు వెలుగులోకి రావడం కలకలం రేపింది. సుమారు 3.75 లక్షల రికార్డులను పరిశీలించగా, వాటిలో 3,897 రికార్డుల్లో వ్యక్తులను గుర్తించగలిగే సమాచారం ఉన్నట్లు వెల్లడైంది. ఇందులో ఖాతాదారుల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీలు, ఈ-మెయిల్ చిరునామాలు, కస్టమర్ ఐడీలు, రుణ దరఖాస్తులకు సంబంధించిన వివరాలు ఉన్నట్లు సమాచారం. అయితే బ్యాంకు ఖాతాల్లోని నగదు సురక్షితంగానే ఉందని, ప్రధాన బ్యాంకింగ్ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగలేదని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. అయినప్పటికీ వ్యక్తిగత సమాచారం బయటపడటం భవిష్యత్తులో సైబర్ నేరగాళ్లకు అవకాశంగా మారే ప్రమాదం ఉంది. ఈ వివరాలను ఉపయోగించి ఖాతాదారులకు ఫోన్ చేసి బ్యాంకు అధికారులమంటూ నమ్మించడం, నకిలీ సందేశాలు పంపడం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు సేకరించడం వంటి మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా రుణాలు తీసుకున్నవారు, ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించేవారు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అసలు ఈ సమాచారం ఎక్కడి నుంచి బయటపడింది? బ్యాంకు అంతర్గత వ్యవస్థల్లో భద్రతా లోపాలు ఉన్నాయా? మూడో పక్ష సంస్థల ప్రమేయం ఉందా? అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరపాలి. డిజిటల్ బ్యాంకింగ్ విస్తరణతో పాటు సైబర్ నేరగాళ్లు కూడా కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారు. కేవైసీ నవీకరణ పేరుతో నకిలీ లింకులు పంపడం, ఖాతా నిలిపివేస్తామంటూ బెదిరించడం, బహుమతులు వచ్చాయంటూ మభ్యపెట్టడం, బ్యాంకు సిబ్బందిగా పరిచయం చేసుకుని రహస్య వివరాలు అడగడం వంటి మోసాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు తమ సమాచార భద్రతా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయాలి. ఖాతాదారుల వివరాలను భద్రపరిచే సాంకేతిక వ్యవస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంతోపాటు సమాచార చోరీలకు కారణాలను గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రిజర్వ్ బ్యాంక్ కూడా బ్యాంకింగ్ రంగంలో సైబర్ భద్రతా ప్రమాణాల అమలును నిరంతరం పర్యవేక్షించాలి. మరోవైపు బ్యాంకుల్లో సిబ్బంది కొరత, తాత్కాలిక నియామకాలు, పనిభారం వంటి అంశాలు కూడా సమాచార భద్రతపై ప్రభావం చూపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఉద్యోగులకు ఆధునిక సైబర్ భద్రతపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఖాతాదారులు కూడా తమ బాధ్యతను గుర్తించాలి. బ్యాంకు అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ ద్వారా ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లను అడగరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అపరిచితుల నుంచి వచ్చే సందేశాల్లోని లింకులను తెరవకూడదు. అనుమానాస్పద యాప్‌లను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన సందేశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ఖాతాలో అనుమానాస్పద లావాదేవీ గుర్తించిన వెంటనే బ్యాంకుకు సమాచారం ఇవ్వాలి. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి. డిజిటల్ బ్యాంకింగ్ వల్ల సమయం, శ్రమ ఆదా అవుతున్నప్పటికీ సమాచార భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, ఖాతాదారుల వ్యక్తిగత వివరాలు, ఆర్థిక లావాదేవీలకు పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉంది. పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్ఠమైన భద్రతా వ్యవస్థలు అమలైనప్పుడే ప్రజలకు డిజిటల్ బ్యాంకింగ్‌పై విశ్వాసం పెరుగుతుంది. ప్రజల సొమ్ముతో పాటు వారి వ్యక్తిగత సమాచారాన్ని కాపాడటం బ్యాంకింగ్ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమైన బాధ్యతగా గుర్తించాలి.



(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి..



బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకవాదాన్ని అంతం చేద్దాం) మహా పాదయాత్రలో తాను పాల్గొంటున్నట్లు అమిత్ షా వెల్లడించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.ఈ పాదయాత్రలో అమిత్ షాతో పాటు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ బీజేపీ నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొంటున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. పాదయాత్ర ముగిసిన తర్వాత నిర్వహించనున్న బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ పార్టీపై ఆయన మరిన్ని విమర్శలు చేసే అవకాశం ఉండటంతో సభలో ఆయన ప్రసంగంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన,

?

(సోమవారం) మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యర్థాల తరలింపులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే, గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరాను విస్తరించాలని సూచించారు. నిర్మాణ పనులు, పార్కులు, గ్రీనరీ నిర్వహణ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ గ్రీన్ వాటర్ సరఫరాను పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.మరోవైపు, నగరంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిగ్నల్ ఫ్రీ ట్రాఫిక్ కోసం అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనాలు నిలిచిపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పక్కా ప్రణాళికలతో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఓట్ చోరీ జరిగితే రాహుల్,



హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు.అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు.
తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు..

కేటాయించింది.నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా మెట్రో నెట్‌వర్క్‌ను శివారు ప్రాంతాలకు విస్తరించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి.రెండో దశలో శంషాబాద్ విమానాశ్రయం, ఐటీ హబ్ పరిధిలోని రాయదుర్గం-కోకాపేట, పాతబస్తీ పరిధిలోని ఎంజీబీఎస్-చంద్రాయణగుట్టతో పాటు ఇతర శివారు ప్రాంతాలను కలిపే కారిడార్లను ప్రతిపాదించారు. మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర..



వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.
మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఓబీసీ గణనపై తీర్మానం చేయండి



నిర్వహించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్య క్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశా రు. ఈ మేరకు ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాశారు. ఓబీసీ కులగణనతో పాటు, ఆదివాసీల మతాన్ని నమోదు చేసేందుకు కూడా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కోరు తూ తీర్మానాలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని కవిత తన లేఖలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన, అధికారిక గణాంకాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆమె అభిప్రాయపడ్డారు. కులాల వారీగా లెక్కలు తేలితేనే వారికి సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతాయని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంస్కృతి, ప్రకృతి ఆరాధనను దృష్టిలో ఉంచుకుని జనగణనలో వారి మతాన్ని నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తీర్మానాలను ఆమోదించాలని కవిత కోరారు.

28 జిల్లాల జెడ్పీ స్థానాలు

హింస సృష్టించాలని కూటమి పార్టీలను కవ్వించినా... సంయమనం పాటించారన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమని సీఎం వెల్లడించారు. 28 జిల్లాల జెడ్పీ స్థానాలను కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని... ఆ మేరకు జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలన్నారు. అలాగే ప్రతి మండలంలోనూ కూటమి జెండాలు రెపరెపలాడాలని.. ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని... ప్రతి ఇంటికీ సంక్షేమం అందించామన్నారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నామని తెలిపారు.కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని... కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబు సూచించారు. కేంద్ర - రాష్ట్రాలతోపాటు... స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ చర్చించుకుంటున్నామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు.'మన ఓట్లు మనం వేయించుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఓ పక్క స్థానిక ఎన్నికల హడావుడి ఉండగానే.. ఆర్నబ్ తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాం. ఆర్నబ్ తుఫాన్‌లో పెద్ద ఎత్తున విద్యుత్ స్తంభాలు కూలిపోయి.. విద్యుత్ వ్యవస్థ ఇబ్బందుల్లో పడింది. విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించాం.. కూలిన స్తంభాలను తిరిగి ఏర్పాటు చేశాం. ఇప్పుడు మురసు తుఫాన్ ముప్పు పొంచి ఉంది. దీనిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు.

పశ్చిమాసియా సంక్షోభంలోనూ..

ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇంధన భద్రత అనేది పూర్తిగా స్వచ్ఛమైన విద్యుత్ (క్లీన్ పవర్) పైనే ఆధారపడి ఉంటుందని మోదీ ఉద్ఘాటించారు."కొన్నేళ్లుగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అసాధారణమైన సంక్షోభాలను ఎదుర్కొంది. కరోనా మహమ్మారి నుంచి పశ్చిమాసియా సంక్షోభం వరకు ప్రపంచం అనేక పెద్ద సవాళ్లను చూసింది. పశ్చిమాసియా సంక్షోభం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ సంక్షోభాన్ని మనం చాలా మెరుగ్గా నిర్వహించామని 140 కోట్ల మంది భారతీయులు గర్వంగా చెబుతున్నారు. ఈ కష్టకాలం లోనూ భారత వృద్ధి రేటు వేగంగా ముందుకు దూసుకెళ్తోంది. ఒకవేళ భారత్ క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే, గత దశాబ్దంలో దానికి అవసరమైన కొత్త వ్యవస్థలను ఏర్పాటు చేయకపోయి ఉంటే, మన పరిస్థితి మిగతా ప్రపంచం కంటే చాలా దారుణంగా ఉండేది. ఈ అంతర్జాతీయ సంక్షోభం ప్రతి దేశానికీ ఒక స్పష్టమైన సందేశం ఇచ్చింది. ఇంధన భద్రత అనేది ఆర్థిక భద్రతతో నేరుగా ముడిపడి ఉంది. ఇంధన భద్రత భవిష్యత్తు క్లీన్ ఎనర్జీపై ఆధారపడి ఉంది. భవిష్యత్తులోనూ మనం శిలాజ ఇంధనాలపైనే ఎక్కువగా ఆధారపడితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పదేపదే అడ్డంకులను ఎదుర్కోవాల్సి వస్తుంది."

కరువు మండలాలు ప్రకటించడం తప్ప సహాయంపై

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు. అనంతరం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.కరువు మండలాల్లో రైతులు, వ్యవసాయ కూలీలను ఎలా ఆదుకుంటారో చెప్పలేదని ఆరోపించారు. మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కరువు మండలాలను ప్రకటించి ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తే రేవంత్ రెడ్డి నయా పైసా సహాయం చేయాలన్న సోయి లేదని అన్నారు. 5వందల ఎకరాల మియాపూర్ భూములు అమ్ముతా. కమిషన్ కొడతా అనే ధ్యాసలో ఉన్నాడే తప్ప రైతులను ఎట్లా ఆదుకుంటానో చెప్పడం లేదని ఆరోపించారు.ఎల్‌నినో వల్ల ఎండ బాగ కొడుతది. మంచినీళ్లు దొరకయ్ . పశువులు, మనుషులు చనిపోతారని భయపెట్టిస్తూ ప్రజలను ఎట్లా ఆదుకుంటానో చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా వచ్చినప్పుడు కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని, రేషన్ కార్డు మీద రూ.1500 బ్యాంకులో వేశారని, 10 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేశారని తెలిపారు.

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత



ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేక కోర్సులను అందుబాటులో ఉంటాయన్నారు. తద్వారా ఏడాది పాటు 900కు పైగా డిజిటల్ కోర్సులను విద్యార్థులు ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్లోబల్ సర్టిఫికేషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు డిస్కౌంట్ వోచర్లు అందిస్తామన్నారు. విద్యార్థులకు హ్యాకథాన్లు, ఇండస్ట్రీ కనెక్ట్ సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అర్హులకు ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. కళాశాల అధ్యాపకులకూ ప్రపంచస్థాయి ఏఐ, క్లౌడ్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. లక్ష మంది యువతకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అందించడమే లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

■ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా (నమస్తే హైదరాబాద్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ,హౌజింగ్, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించి మొత్తం 147 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పరుగుపందెంలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

■ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక
■ జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం
■ రెండు బంగారు పతకాలు కైవసం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్): క్రీడల్లోనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారు. సిద్దిపేటలో గత నెల 31న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు కిలోమీటర్ల పరుగు పందెంలో ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి డి దినేష్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీల్లో తొలుత సిద్దిపేట జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న దినేష్, అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలోనూ మొదటి స్థానంలో నిలిచి మరో బంగారు పతకాన్ని సాధించాడు. వరుస విజయాలతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజమోహన్ గౌడ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం దినేష్‌ను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానం సాధించి పాఠశాలతో పాటు సిద్దిపేటకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, రాజు, సాగర్, శ్రీనివాస్, సుజాత, శకుంతల, జంపయ్య, జ్యోత్స్న, బాలవాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి


■ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



చిలుకానగర్, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉమ్మడి చిల్కానగర్ డివిజన్ పరిధిలోని బీరప్పగడ్డ డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో ఉన్న సెయింట్ గాబ్రియేల్ ప్రైవేట్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటరు అవగాహన, నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటును ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు ప్రక్రియను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాల్లో పూర్తి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆఫ్‌లైన్ విధానంలో నమోదు చేసుకునేందుకు పాఠశాల యాజమాన్యానికి ఫారం-18 అందజేశామని, అర్హులు వాటిని పూర్తిచేసి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జతచేసి సమర్పించాలని సూచించారు. అదేవిధంగా ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు చేసుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ల్యాప్‌టాప్‌లతో అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. 'మీ ఓటు మీ హక్కు. మీ గొంతుకకు గుర్తింపు' అనే నినాదంతో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.

నేర్ధం భాస్కర్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఈ నెల 5న మెగా ఉచిత వైద్య శిబిరం

■ ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: నేర్ధం భాస్కర్ గౌడ్



ఉప్పల్, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్): బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు నేర్ధం భాస్కర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 5వ తేదీ గురువారం నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సేవలను అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉప్పల్--చిల్కానగర్ ప్రధాన రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న నోవా బ్యాంకెట్ హాల్‌లో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగనుంది. ఈ శిబిరంలో భాగంగా మెగా ఉచిత కంటి వైద్య శిబిరం, ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాల పంపిణీ చేపట్టనున్నారు. డాక్టర్ నేర్ధం మనీషా గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉప్పల్, చిల్కానగర్ పరిసర ప్రాంతాల ప్రజలు, వృద్ధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని నేర్ధం భాస్కర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

చందానగర్ డివిజన్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశం



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి చందానగర్ డివిజన్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే కోరగా, డివిజన్‌లో 3 వేల నుంచి 4 వేల ఓట్లు నమోదు చేయించేలా నాయకులంతా సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్సీ సూచించారు. పట్టభద్రుల మద్దతు బీఆర్ఎస్‌కు ఉండేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి తో పాటు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పేదలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి

■ పాక్స్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్
■ నంగునూరులో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నంగునూరు, / సయ్యద్ జహీర్ / నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్): ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. నంగునూరు గ్రామానికి చెందిన కొండిల ప్రవంతి భర్త వెంకటేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును ఆయన సోమవారం అందజేశారు. మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ సహకారంతో ఈ ఆర్థిక సాయం మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఎండీ ఇమ్రాన్, జీవన్ నాయక్, పిడిచెట్టి ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, లింగంపల్లి అజయ్, చిర్రం భాను, ప్రశాంత్, శంకరయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమిత్ షా మహా పాదయాత్రకు వెంకటరెడ్డి నగర్ డివిజన్ నుంచి భారీగా తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

■ కాంగ్రెస్ అసత్య ప్రచారాలను ప్రజల్లో ఎండగడతాం: ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్



వెంకటరెడ్డి నగర్, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్): కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ఆరోపణలు, తప్పుడు ప్రచారాలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేపట్టిన మహా పాదయాత్రకు వెంకటరెడ్డి నగర్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. భాగ్యనగరంలో నిర్వహించిన ఈ మహా పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అనేక అసత్య ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ఆరోపణలను ప్రజల్లో ఎండగట్టడంతో పాటు వాటిని ఖండించేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా భాగ్యనగరంలో మహా పాదయాత్ర చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వెంకటరెడ్డి నగర్ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పాదయాత్రలో పాల్గొన్నారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చెల్లోజు ఎల్లాచారి, పుచ్చల అశోక్, తుమ్మలి రవి, గోవింద్ బాక్స్ హరిబాబు, సౌడం మహేష్, గాజుల మల్లయ్య, ప్రతాప్ శీలం సుధా తదితరులు పాల్గొన్నారు.

నాచారం మెయిన్ రోడ్డులో యూటర్న్ సమస్యకు త్వరలో పరిష్కారం

■ ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేస్తామని అధికారుల హామీ



నాచారం, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్): నాచారం మెయిన్ రోడ్డులో యూటర్న్ మూసివేత కారణంగా వాహనదారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన ప్రాంతంలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేస్తామని సంబంధిత శాఖల అధికారులు హామీ ఇచ్చారు. నాచారం మెయిన్ రోడ్డు నుంచి రాఘవేంద్ర నగర్, శ్రీ రాఘవేంద్ర నగర్, న్యూ రాఘవేంద్ర నగర్, శాంతి గార్డెన్స్, రైతు బజార్, ఇందిరానగర్, అన్నపూర్ణ కాలనీలతో పాటు పలు పాఠశాలలకు వెళ్లే వాహనదారులు యూటర్న్ మూసివేతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు. యూటర్న్ అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు ఈఎస్ఐ ఆసుపత్రి వరకు వెళ్లి తిరిగి రావాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వాల్యూ జోన్ వద్ద రాంగ్ రూట్లో ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని, ట్రాఫిక్ చలాన్ల రూపంలో జరిమానాలు చెల్లించాల్సి వస్తోందని వివరించారు. ఈ సమస్య పరిష్కారం కోసం గత రెండేళ్లుగా పలుమార్లు సంబంధిత అధికారులను కలిసి వినతులు అందజేసినట్లు తెలిపారు. గతంలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినప్పటికీ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రోడ్ సేఫ్టీ, ఇంజనీరింగ్, ట్రాఫిక్ పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా నాచారం మెయిన్ రోడ్డులో యూటర్న్ సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి వాహనదారుల ఇబ్బందులను తొలగిస్తామని హామీ ఇచ్చినట్లు సాయిజెన్ శేఖర్ వెల్లడించారు. ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు వల్ల వాహనదారులకు ప్రయాణం సులభతరం కావడంతో పాటు రాంగ్ రూట్ ప్రయాణాలు, రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ పరిశీలనలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, రోడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్, ఏఎంఐ ఉపాసన, ఉప్పల్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సౌశీల్య, మల్కాజిగిరి రోడ్ సేఫ్టీ వింగ్ ఎస్ఐలు సాయన్న, జగన్, రోడ్ సేఫ్టీ సిబ్బంది, నాచారం సర్కిల్ డీఈ పృథ్వీ, ఏఈ సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో డిసెంబర్ 6న అయ్యప్ప మహా పడిపూజ

■ లోక కళ్యాణార్థం మహా పడిపూజ
■ స్వామీజీ ఉన్నికృష్ణన్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి/ సయ్యద్ జహీర్ / నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్) : లోక కళ్యాణం, ప్రజల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ సిద్దిపేటలో డిసెంబర్ 6న అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు మణికంఠ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి, మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైస్కూల్ మైదానంలో మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రముఖ స్వామీజీ ఉన్నికృష్ణన్ చేతుల మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ రఘునందన్‌రావుతో పాటు పలువురు సినీ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు వెల్లడించారు. మహా పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయ్యప్ప స్వాముల భక్తి పారవశ్యంతో జరిగే ఈ మహా పడిపూజ కార్యక్రమానికి గురు స్వాములు, అయ్యప్ప మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మణికంఠ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.
ఈ సమావేశంలో మణికంఠ అసోసియేషన్ సభ్యులు
తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

యాదమ్మకు కమిషనర్ పరామర్శ

■ ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. అండగా ఉంటామని భరోసా..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట పట్టణంలోని 17వ వార్డుకు చెందిన పారిశుధ్య కార్మికురాలు నాయిని యాదమ్మ ప్రమాద వశాత్తు గాయపడి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సోమవారం ఆసుపత్రికి వెళ్లి యాదమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ యాదమ్మతో మాట్లాడి ఆమెకు ధైర్యం చెప్పారు. ప్రమాదం గురించి ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి సంక్షేమానికి మున్సిపల్ యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. యాదమ్మకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

డీఆర్‌పీసీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్

■ పరిశుభ్రత నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

■ వ్యర్థాల సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకోవాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన డ్రై రిసోర్స్ కంట్రోల్ సెంటర్ (డీఆర్‌పీసీ)ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సోమవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, నిల్వ చేయడం, నిర్వహణ ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్రం నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కమిషనర్ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, పొడి వ్యర్థాలను పునర్వినియోగానికి అనువుగా శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరించాలని సూచించారు. కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగిస్తూ, వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజల్లోనూ చెత్త వేరు చేసే అలవాటుపై అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తూ, మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిషనర్ పేర్కొన్నారు.

అమిత్ షా పాదయాత్రకు హెచ్‌ఎంటీ నగర్ డివిజన్ నుంచి భారీగా తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు


■ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ చౌరస్తా కార్యక్రమానికి హాజరు



నాచారం, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేపట్టిన చలో బషీర్‌బాగ్ చౌరస్తా పాదయాత్ర కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో హెచ్‌ఎంటీ నగర్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పాదయాత్రకు తమ మద్దతు తెలిపారు.
ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. ఎస్ఐఆర్, ఈవీఎంలపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు, వారు కోరుకున్న బ్యాలెట్ విధానంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా తమ వైఖరిని మార్చుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్ర మౌళి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ యోగేశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, హన్మంత్ బిరాదర్, గందమల గోపి, రాజిరెడ్డి, సురేందర్ స్వామి, శేఖర్ గుప్తా, వేణుగోపాల్, పోతగాని విజయ గోపాల్ గౌడ్, మంజులవాణి, పార్వతి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

రహదారిపై ఆక్రమణలు తొలగించి ప్రజలకు న్యాయం చేయాలి.... మసీదుబండ ప్రజలు





నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : మసీదుబండ పరిధిలోని సర్వే నంబర్ 169లో జరుగుతున్న నిర్మాణ పనులు, రహదారి ఆక్రమణలపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మసీదుబండ ప్రజలు కోరారు. ఈ మేరకు సీఎంసీ,శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం,టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు సోమవారం ప్రజావాణిలో పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా హెచ్‌సీయూ బస్ డిపో నుంచి మసీదుబండ బొటానికల్ గార్డెన్ వరకు ఉన్న 100 అడుగుల రహదారి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని మసీదుబండ ప్రజలు ఆరోపించారు. మూడు సెల్లార్లతో కూడిన బహుళ అంతస్తుల భవన నిర్మాణంతో పాటు రహదారికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమించే విధంగా ఇనుప రేకులతో కంచెలు, షెడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ నిధులతో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించిన 4.5 అడుగుల వెడల్పు కాలువలు, 100 అడుగుల రహదారి స్థలాన్ని ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 120 అడుగుల రహదారికి సంబంధించిన సెట్‌బ్యాక్ నిబంధనలు కూడా అమలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బిల్డర్‌కు మంజూరైన అనుమతులు, నిర్మాణ ప్రణాళికలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఇనుప కంచెలు, షెడ్లు, ఇతర ఆక్రమణలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రహదారులు, కాలువలు ప్రజల ప్రయోజనాల కోసమేనని, వాటిని వ్యక్తిగత అవసరాలకు వినియోగించకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మసీదుబండ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని సందర్శించి రహదారి, కాలువల ఆక్రమణలను పరిశీలించిన నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని సంబంధిత బిల్డర్ ను హెచ్చరించారు.

ఆర్థిక పరిజ్ఞానంపై యాజమాన్య వికాస అకౌంట్స్ పై గీతం యూనివర్సిటీలో



పఠాన్ చెరు /నమస్తే హైదరాబాద్ నవంబర్ 02:- ఆర్థిక పరిజ్ఞానం అంశాలపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఈనెల 19-20 తేదీలలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు.
ఆసక్తి ఉన్నవారికి అద్భుత అవకాశం వ్యూహాత్మక వ్యాపార నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన ఆర్థిక పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలతో మేనేజర్లను సన్నద్ధం చేయడం లక్ష్యంగా ఈనెల 19-20 తేదీలలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని అకౌంటింగ్, ఫైనాన్స్ విభాగం రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమం (ఎండీపీ) నిర్వహించనుంది. 'సంఖ్యల నుంచి వ్యూహం వరకు: నిర్వాహక నైపుణ్యం కోసం ఆర్థిక పరిజ్ఞానం' అనే పేరుతో, హైబ్రిడ్ పద్ధతిలో ఆచరణాత్మక కార్యశాలగా దీనిని ఏర్పాటు చేస్తున్నట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.
ఈ కార్యక్రమం ప్రధానంగా ఫైనాన్స్ లో అధికారిక నేపథ్యం లేని మేనేజర్లు, వృత్తి నిపుణుల కోసం రూపొందించామని, ఇది వారికి ఆర్థిక, వాణిజ్యపరమైన అవగాహనను పెంపొందించుకోవడానికి తోడ్పడుతుందన్నారు. ఇది ఆర్థిక విశ్లేషణ, వ్యయ నిర్మాణాలు, బడ్జెట్ రూపకల్పన, మూలధన కేటాయింపు, పెట్టుబడిపై రాబడి, పెట్టుబడి మూల్యాంకనం వంటి కీలక అంశాలపై దృష్టి సారిస్తుందని తెలిపారు. ఇందులో పాల్గొనేవారు ఆర్థిక విలువ జోడింపు (ఈవీఏ), మూలధన సగటు వ్యయం (డబ్ల్యుఏసీసీ), మూలధన ఆస్తి ధరల నమూనా (సీఏపీఎం), ఆర్థిక అంచనా వంటి ఆధునిక క్యాపిటల్-బడ్జెట్ పద్ధతులు, వ్యూహాత్మక ఆర్థిక సాధనాలపై ఆచరణాత్మక అంతర్దృష్టులను కూడా పొందుతారని వివరించారు.
ఈ అభ్యాస ప్రయాణం ఐదు పరస్పర సంబంధిత దశలను అనుసరిస్తుందని, అవి- అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, పరిష్కరించడం, నమూనాను రూపొందించడం, ప్రదర్శించడంగా పేర్కొన్నారు. వాస్తవ ప్రపంచ వ్యాపార సందర్భాలు, ప్రత్యక్ష అభ్యాసాలు, ఆచరణాత్మక కేస్ అప్లికేషన్ల ద్వారా, పాల్గొనేవారు కీలక ఆర్థిక చోదకాలను గుర్తించడం, వ్యాపార పని తీరును విశ్లేషించడం, ఆచరణీయమైన ఆర్థిక అంతర్దృష్టులను రూపొందించడం, పెట్టుబడి అవకాశాలను మూల్యాంకనం చేయడం, వ్యూహాత్మక సిఫార్సులను సమర్థవంతంగా తెలియజేయడం నేర్చుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమం ఆర్థిక భావనలకు, నిర్వహణ పద్ధతులకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చి, తరగతి గదిలో నేర్చుకునే విషయాలను ఆచరణాత్మక వ్యాపార పరిష్కారాలుగా మార్చుకునే అవకాశాన్ని పాల్గొనేవారికి అందిస్తుందని తెలిపారు. ఇది వృత్తిపరమైన సామర్థ్యాలను మెరుగుపరచుకోవడానికి, నిర్ణయం తీసుకునే సామర్థ్యాలను బలోపేతం చేయడానికి విలువైన అంతర్దృష్టులను కూడా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లోని అకౌంటింగ్, ఫైనాన్స్ విభాగం నుంచి డాక్టర్ సుశోభన్ పాల్, డాక్టర్ మెరుగు వేణుగోపాల్ నిర్వహిస్తారని, పాల్గొనేవారందరికీ సంబంధిత అభ్యాస సామగ్రితో పాటు ధ్రువీకరణ పత్రం (సర్టిఫికెట్) అందజేస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు, తమ పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం 84209 66501ను సంప్రదించాలి, లేదా సి బి ఈఏగీతం.ఈ డి యూ కు ఈ-మెయిల్ చేయాలని సూచించారు.

బాలకృష్ణ నగర్ కాలనీల అభివృద్ధికి మరో ముందడుగు

■ రూ.14 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం.. ప్రారంభించిన ఆకారపు అరుణ్ పటేల్

■ రోడ్ల మంజూరుకు కృషి చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డికి కాలనీవాసుల కృతజ్ఞతలు



రామంతాపూర్, నవంబర్ 2 (నమస్తే హైదరాబాద్): వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ కాలనీల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. బాలకృష్ణ నగర్ ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3, సబీరా కాలనీ, కురుమ నగర్ ప్రాంతాల్లో సుమారు రూ.14 కోట్ల వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ అభివృద్ధి పనులను కాంగ్రెస్ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ ప్రారంభించారు.గతంలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆయా కాలనీల్లో పర్యటించిన ఆకారపు అరుణ్ పటేల్ స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్ల దుస్థితిని పరిశీలించి, కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సంబంధిత అధికారులతో చర్చించి రోడ్ల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేశారు.ఆయన కృషి ఫలితంగా సుమారు రూ.14 కోట్ల నిధులతో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేసిన మందుముల పరమేశ్వర్ రెడ్డికి కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆకారపు అరుణ్ పటేల్ పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన నాయకులు, అధికారులతో పాటు విజ్ఞప్తులు చేసిన కాలనీవాసులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి, బాలకృష్ణ నగర్ అధ్యక్షుడు తిక్కరెడ్డి వేణుగోపాల్ చారి, కాసిమ్ గౌడ్, సబీరా కాలనీ అధ్యక్షుడు మహమ్మద్ అశ్వక్, కాలనీవాసులు స్వామి, నాగరాజు, బ్రహ్మయ్య, అరుణ్, సాయి, నరసింహ, రఘు, సాయి, నాగమల్లయ్య, కిషోర్, భాను, నవీన్, పవన్, భాష, నాగేష్, బాలాజీ చారి, శ్రవంతి, నాగేష్, రాము, శిమ్ము తదితరులు పాల్గొన్నారు.

ముహమ్మద్ వహీదుద్దీన్‌కు 'గురుబ్రహ్మ' అవార్డు

■ విద్య, సాహిత్య రంగాల్లో విశేష సేవలకు అరుదైన గుర్తింపు

■ పలువురి అభినందనలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, ఉపాధ్యాయుడు ముహమ్మద్ వహీదుద్దీన్‌కు అరుదైన గౌరవం దక్కింది. విద్యా, సాహిత్య రంగాల్లో అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ 'ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ-ఇండియా' 21వ వార్షికోత్సవం సందర్భంగా ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన 'గురుబ్రహ్మ' అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఉన్న సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వేడుకలో పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ముహమ్మద్ వహీదుద్దీన్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు, ఎఫ్ఎఫ్ఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఈనాడు కాలమిస్ట్ పెంటపాటి కృష్ణుడి శేషు, సీనియర్ యోగాచార్యులు, ప్రముఖ పాత్రికేయులు కోటేశ్వరరావు, హైదరాబాద్ సేవా సదన్ సంస్థ అధ్యక్షుడు గూడూరు శ్రీధర్ రెడ్డి, రచయిత, సినీ నిర్మాత ఉమాశంకర్ రెడ్డి, ఎల్బీనగర్ ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్రబాబు, ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్యనారాయణ మాస్టర్, ప్రధాన కార్యదర్శి, టీవీ కొరియోగ్రాఫర్ సూర్య తేజ మాస్టర్ తదితరులు పాల్గొని అవార్డును అందజేశారు. ముహమ్మద్ వహీదుద్దీన్ ఈ గౌరవాన్ని అందుకోవడం పట్ల సిద్దిపేటకు చెందిన ఉపాధ్యాయులు, సాహితీ వేత్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను అభినందిస్తూ భవిష్యత్తులో విద్య, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని విశేష సేవలందించి మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

జాతీయ స్థాయి కర్షక రత్నం అవార్డుకు జక్కుల కనకయ్య ఎంపిక

■ నవంబర్ 15న న్యూఢిల్లీలో అవార్డు ప్రదానం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 02 (నమస్తే హైదరాబాద్): వ్యవసాయ రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ, ఆధునిక సాగు పద్ధతులతో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా తోటి రైతులకు అండగా నిలుస్తూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న సిద్దిపేట జిల్లా రైతు జక్కుల కనకయ్య జాతీయ స్థాయి కర్షక రత్నం అవార్డుకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు, అవార్డు ఎంపిక కమిటీ సభ్యుడు కుంభాల రవీందర్ వెల్లడించారు. సిద్దిపేట పట్టణంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామానికి చెందిన జక్కుల కనకయ్య గతంలో వివిధ రకాల కూరగాయల పంటలను సాగుచేస్తూ వ్యవసాయ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సాగులో తన అనుభవాన్ని ఇతర రైతులతో పంచుకుంటూ, ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని తోటి రైతులకు ట్రాక్టర్ ద్వారా దుక్కి దున్నడం వంటి సహాయాలు అందిస్తూ వారి సాగు ఖర్చులు తగ్గించేందుకు తన వంతు తోడ్పాటునందిస్తున్నారని వివరించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, సామాజిక సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధతను గుర్తించిన అవార్డు ఎంపిక కమిటీ జాతీయ స్థాయి కర్షక రత్నం అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు, జాతీయ అవార్డుల ఎంపిక కమిటీ చైర్మన్ రాధాకృష్ణ జక్కుల కనకయ్యకు అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు రవీందర్ వెల్లడించారు. రైతులు, సంఘసేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ బహుజన సాహిత్య అకాడమీ ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి అవార్డులను అందజేస్తుందని తెలిపారు. ఈ నెల 15న దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించనున్న అకాడమీ 20వ జాతీయ మహాసభల్లో జక్కుల కనకయ్యకు కర్షక రత్నం అవార్డును ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికైన జక్కుల కనకయ్యను అవార్డు ఎంపిక కమిటీ సభ్యురాలు నెల్లుట్ల నర్సవ్వతో పాటు గ్రామస్థులు, తోటి రైతులు, పలువురు అభినందించారు.

రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అమిత్ షా పాదయాత్రకు భారీగా తరలివెళ్లిన శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణులు



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం -- అరా చకవాదాన్ని అంతం చేద్దాం" పాదయాత్రలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న భాంభరత్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి మొజంజాహి మార్కెట్ వరకు సాగిన ఈ పాదయాత్రకు శేరిలింగంపల్లి నుంచి బీజేపీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడటం, ప్రజా స్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల్లో విశ్వాసాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ఉపాధి హామీ పనుల పేరుతో మట్టి దందా

- వేలేరు చెరువు రాగడి మట్టికి అక్రమంగా ధర నిర్ణయిస్తున్నారా?
- 100 రోజుల ఉపాధి హామీ పథకం పనుల్లో వెలుగుచూస్తున్న ఆరోపణలు
- షోడశపల్లి శివారులోని ఇటుక బట్టిలకు మట్టి తరలింపు
- అనుమతులు లేకుండానే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు
- ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ పాత్రపై విచారణ జరపాలని స్థానికుల డిమాండ్.





వేలేరు, నవంబర్ 2, నమస్తే హైదరాబాద్:హన్మకొండ జిల్లా, వేలేరు మండలం ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులు కొందరికి ఆదాయ వనరుగా మారుతున్నాయా ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన చెరువుల పూడికతీత పనుల మట్టిని ప్రైవేటు అవసరాలకు తరలించి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వేలేరు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.

వేలేరు చెరువులో 100 రోజుల ఉపాధి హామీ పథకం కింద పూడికతీత పనులు చేపట్టి రాగడి మట్టిని వెలికితీస్తున్నారు. అయితే ఈ పనుల్లో భాగంగా తీసిన మట్టిని షోడశపల్లి గ్రామ శివారులోని ఇటుక బట్టిలకు తరలించి, సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ పథకం కింద చేపట్టిన పనుల ద్వారా లభించే మట్టి వినియోగంలో పారదర్శకత పాటించాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం మట్టి తరలింపు, విక్రయాల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో వేలేరు ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ పాత్రపై ఆరోపణలు రావడంతో అసలు మట్టి ఎక్కడికి తరలిస్తున్నారు ఎవరి అనుమతితో విక్రయిస్తున్నారు విక్రయాల ద్వారా వచ్చే డబ్బులు ఎవరికి చేరుతున్నాయి అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించేదెప్పుడు

ఉపాధి హామీ పథకం పనుల్లో నిబంధనలు ఉల్లంఘించారా మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా ఎంత పరిమాణంలో మట్టిని తరలించారు ఎవరికి విక్రయించారు అనే అంశాలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన వనరులను వ్యక్తిగత లాభాల కోసం వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మట్టి తరలింపు, విక్రయాలపై పూర్తిస్థాయి వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.

వేలేరు గ్రామ పంచాయతీ సిబ్బందికి (15 లక్షలు) ఇన్సూరెన్స్ బీమాను అందించిన బిల్లా యాదగిరి



వేలేరు నవంబర్ 2, నమస్తే హైదరాబాద్: హనుమకొండ జిల్లా వేలేరు మండలం వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సిబ్బందికి ఒక్కరికి 15 లక్షల(పదిహేను లక్షల) రూపాయల (ఇన్సూరెన్స్) బీమా కు, 18 మంది కి సంబంధించిన, వార్షిక బీమా ప్రీమియం డబ్బులు చెల్లించిన "బిల్లా యాదగిరి "సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయల బీమా ఇన్సూరెన్స్ (తపాలా శాఖ) పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ కు సంబంధించిన వార్షిక ప్రీమియం డబ్బులను చెల్లించడం జరిగింది. గ్రామపంచాయతీ లో క్షేత్రస్థాయిలో వివిధ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి, ప్రమాదవశాత్తు ఏమైనా సంఘటన జరిగినప్పుడు వారి కుటుంబ సభ్యులకు, ఆర్థిక భద్రత ఉండాలని ఉద్దేశంతో ఈ ఇన్సూరెన్స్ ను సిబ్బందికి చేయడం జరిగిందని, ఈ సందర్భంగా గ్రామంలో పంచాయతీ సిబ్బంది వారు చేస్తున్న సేవలను అభినందించిన సర్పంచ్. ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి విజయ, తపాల శాఖ (పోస్ట్ ఆఫీస్) అధికారి నవ్య, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

ఆపదలో ఉన్న నాయకుడికి అండగా సుందర్ చారిటబుల్ ట్రస్ట్

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరగోని బాలరాజుకు పరామర్శ.. వీల్‌చైర్ అందజేత
- సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్



జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, అవసరమైన వారికి చేయూత నందించడమే లక్ష్యంగా సుందర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మరోసారి తన సేవా నిరతిని చాటుకున్నారు. దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరగోని బాలరాజు కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలు ఫ్రాక్చర్ అయి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఏల సుందర్ సోమవారం బాలరాజు నివాసానికి వెళ్లి ఆయనను ఆప్యాయంగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో బాలరాజు అవసరాన్ని గుర్తించి, ఆయన కోరిక మేరకు వీల్‌చైర్‌ను (తోపుడు బండిని) అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు కుటుంబ సభ్యులు ఏల సుందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుందర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు ఎంతోమందికి ఉపయోగపడుతున్నాయని, ఆపద సమయంలో అండగా నిలుస్తూ బాధితులకు అవసరమైన సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుపురం సోమయ్య, నాయకులు ఇంద్రసేన రెడ్డి, తోటకూరి కిష్టయ్య, గొడిశాల మల్లేష్, కారుపోతుల సారంగపాణి, ఉప్పల సాయిమోట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ చింతరవి



జనగామ జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అదనపు కరెంటు పోల్లు లూజ్ వైర్లను సరి చేయాలి అని కొన్నిచోట్ల ఇండ్ల మీది నుండి ఉన్న వైర్లను సరిచేయలి అని కోరుతూ సర్పంచ్ చింత రవి దేవరుప్పుల విద్యుత్ శాఖ ఏఈ నర్సింహారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ అంతరాయాలను తొలగించి ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అం దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. లైన్మెన్ నర్సయ్య. తదితరులు . పాల్గొన్నారు.

నల్ల నువ్వులు లేదా తెల్ల నువ్వులు.. ఎక్స్‌పర్ట్ ప్రకారం షుగర్, కొలెస్ట్రాల్ ఉన్నవారికి ఏది బెస్ట్ ఛాయిస్?



మనకు సాధారణంగా తెల్ల నువ్వులు, నల్ల నువ్వులు అందుబాటులో ఉంటాయి. నువ్వుల్లో పోషకాలు మెండుగా ఉంటాయి. అయితే, తెల్ల నువ్వులు లేదా నల్ల నువ్వుల్లో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందన్న సందేహం చాలా మందికి ఉంది. దీనిపై చీఫ్ క్లినికల్ డైటీషియన్ క్లారిటీ ఇచ్చారు.చలికాలం ప్రారంభం కాగానే చాలా మంది ఇళ్లల్లో నువ్వులతో చేసిన లడ్డూలు, చిక్కీలు వంటి వంటకాలు ఆహారంలో భాగమవుతాయి. అంతేకాకుండా చాలా మంది కూరల్లో నువ్వుల పొడిని వాడుతుంటారు. రుచికి మాత్రమే కాకుండా నువ్వులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నువ్వుల్లో పోషకాలు మెండుగా ఉన్నాయి. వీటిలో మంచి కొవ్వులు, ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

ఇక, మనకు నల్ల నువ్వులు, తెల్ల నువ్వులు అందుబాటులో ఉంటాయి. దీంతో చాలా మందికి ఓ సందేహం వస్తోంది. ఈ రెండింటిలో ఆరోగ్యానికి ఏవి మేలు చేస్తాయని? దీనిపై చీఫ్ క్లినికల్ డైటీషియన్ వీణా వి (ఆస్టర్ వైట్‌ఫీల్డ్ హాస్పిటల్ క్లినికల్ న్యూట్రిషన్ & డైటెటిక్స్ హెచ్‌వోడీ) పూర్తి సమాచారం అందించారు. నల్ల నువ్వులు: వీటిపై ఉండే సహజమైన పొట్టు తొలగించకుండా వాడతారు. అందువల్ల వీటిలో ఫినోలిక్ సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.తెల్ల నువ్వులు: మార్కెట్లో లభించే ఎక్కువ శాతం తెల్ల నువ్వులు పొట్టు తీసినవి. పొట్టు తొలగించడం వల్ల అందులోని కొంత ఫైబర్, ఖనిజాలు తగ్గిపోతాయి.ముఖ్య గమనిక: పోషకాల్ని కేవలం రంగు ఆధారంగా మాత్రమే బేరీజు వేయకూడదు. పొట్టు తీయని తెల్ల నువ్వుల్లో కూడా నల్ల నువ్వుల మాదిరిగానే మంచి పోషకాలు ఉంటాయి. సహజ యాంటీఆ క్సిడెంట్లు మరింత ఎక్కువగా కావాలనుకునే వారికి నల్ల నువ్వులు సరైన ఎంపిక.'పుట్టింటికి వెళ్లిపో'.. సుమిత్రకి దశరథ్ ఆదేశం.. దీప, జ్యోత్స్నలు ఒకటే ఏడుపునల్ల నువ్వుల్లోనే కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయా? యాంటీఆక్సిడెంట్లు: పరిశోధనల ప్రకారం నల్ల నువ్వుల పొట్టులో ఫినోలిక్ పదా ర్థాలు ఎక్కువగా ఉండటం వల్ల వీటిలో యాంటీఆ క్సిడెంట్ గుణాలు తెల్ల నువ్వుల కంటే స్పష్టంగా ఎక్కువే ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కణజాలం దెబ్బతినకుండా రక్షిస్తాయి .కాల్షియం: కాల్షియం పరిమాణం అనేది రంగు కంటే కూడా 'పొట్టు ఉందా లేదా' అనేదానిపై ఆధారపడి ఉంటుంది. నువ్వుల గిం జల పైపొరలోనే కాల్షియం అధిక శాతంలో నిల్వ ఉంటుంది. పొట్టు తీయని నువ్వుల్లో (నలు పు లేదా తెలుపు) పొట్టు తీసిన వాటికంటే కాల్షి యం రెండింతలు ఎక్కువగా ఉంటుంది. మార్కె ట్లో తెల్ల నువ్వుల్ని పొట్టు తీసి విక్రయించడం వల్ల, నల్ల నువ్వుల్లోనే కాల్షియం ఎక్కువనే అభిప్రాయం ఏర్పడింది.నువ్వుల్లో ఒలియిక్, లినోలెయిక్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వు ఆమ్లా లు ఉంటాయి. నెయ్యి, డాల్డా వంటి సంతృప్త కొవ్వులకు బదులుగా వీటిని ఆహారంలో చేర్చుకోవడం గుండెకు మంచిది. వీటిలో ఉండే సెసమిన్, సెసమోలిన్ అనే లిగ్నన్స్ శక్తివం తమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసి రక్తనా ళాల్లో చెడు కొలెస్ట్రాల్ఆక్సీకరణం చెందకుండా అడ్డుకుంటాయి.రక్తపోటు (బీపీ), కొలెస్ట్రాల్ స్థాయిల్ని మెరుగుపరచడంలో నువ్వులు సాయ పడతాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. హెచ్చరిక: నువ్వులు గుండెకు మేలు చేసే సమతుల్య ఆహారంలో భాగం మాత్రమే. వైద్యులు సూచించిన కొలెస్ట్రాల్ మందులకు లేదా వ్యాయామానికి ఇవి ప్రత్యామ్నాయం కావు.?పచ్చివా, వేయించినవా?: నువ్వుల్ని దోరగా వేయించడం వల్ల వాటి రుచి పెరగడమే కాకుండా జీర్ణమవడం సులువవుతుంది. అధిక ఉష్ణోగ్రత వద్ద లేదా ఎక్కువసేపు వేయిస్తే అందులోని వేడిని తట్టుకోలేని సున్నితమైన పోషకాలు నశిస్తాయి, కొవ్వులు ఆక్సీకరణం చెందుతాయి.పొడి చేసుకోవడం ఉత్తమం: నువ్వుల్ని నమిలి మింగినప్పుడు చాలా గింజలు నలగకుండా నేరుగా జీర్ణవ్యవస్థ గుండా బయటకు వెళ్లిపోతాయి. దీనివల్ల అందులోని పోషకాలు శరీరానికి సరిగ్గా అందవు. అందుకే నువ్వులను దోరగా వేయించి, కచ్చాపచ్చాగా లేదా మెత్తగా పొడి చేసుకుని తింటే ఖనిజాలు, మంచి కొవ్వులు శరీరానికి వేగంగా శోషించబడతాయి.వాడే విధానం: ఈ పొడిని కూరల్లో, చట్నీల్లో, సలాడ్స్, గంజి, పెరుగు లేదా దోశల పిండిలో కలుపుకుని వాడుకోవచ్చునువ్వుల అలర్జీ: నువ్వుల వల్ల అలర్జీ ఉన్నవారు వీటికి పూర్తిగా దూరంగా ఉండాలి. కొందరిలో ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా తీవ్రమైన అనాఫిలాక్సిస్ ప్రతిచర్యకు దారితీయొచ్చు .?కిడ్నీ సమస్యలు ఉన్నవారు: కిడ్నీ వ్యాధులతో బాధపడుతూ పొటాషియం, ఫాస్ఫరస్ పరిమితులు పాటించేవారు డైటీషియన్ సలహా మేరకే తీసుకోవాలి.కిడ్నీలో రాళ్లు: నువ్వుల్లో ఆక్సలేట్లు ఉంటాయి. గతంలో ఆక్సలేట్ కిడ్నీ స్టోన్స్ వచ్చినవారు లేదా మూత్రంలో ఆక్సలేట్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవాలి. అయితే కిడ్నీ స్టోన్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు.జీర్ణ సమస్యలు: ఒక్కసారిగా ఎక్కువ పరిమాణంలో నువ్వులు తీసుకుంటే పీచు పదార్థం వల్ల కడుపు ఉబ్బరం లేదా గ్యాస్ రావచ్చు. అలవాటు లేనివారు కొద్ది మొత్తంతో ప్రారంభించాలి.

కూల్‌డ్రింక్స్, సోడా తాగితే కడుపు క్యాన్సర్ వస్తుందా, కొన్ని డ్రింక్స్ తాగితే ప్రాబ్లమ్ ఉండదట, అవేంటంటే



తియ్యగా ఉండే పదార్థాలైనా, డ్రింక్స్ అయినా తీసుకోవడమంటే అందరికీ ఇష్టమే. కానీ, తీపి ఆరోగ్యానికి మంచిది కాదు. అయినప్పటికీ కాస్తా అలసటగా అనిపించినప్పుడు, ముఖ్యంగా ఎండలో ఉన్నప్పుడు తియ్యగా ఉండే సోడా, కూల్ డ్రింక్స్ తాగుతాం. అమ్మో ఇవి వద్దు హెల్దీగా తాగాలనుకునే వారు జ్యూసెస్ తాగాలనుకుంటారు. అవి దొరకనప్పుడు ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూసెస్ తాగాలనుకుంటారు. కానీ, వీటి వల్ల మన అలసట తగ్గడమేమో కానీ, ప్రమాదకరమైన క్యాన్సర్స్ వస్తాయని చెబుతున్నారు శాస్త్రవేత్తలు.మనం బయటికి వెళ్ళినా, బయటి నుంచి ఎవరైనా ఇంటికొచ్చినా ముందుగా వెల్‌కమ్ డ్రింక్స్ అనే పేరుతో తియ్యని డ్రింక్స్ మన గొంతులో పడాల్సిందే. కొంతమంది ఇవి సందర్భానుసారం తీసుకుంటే మరికొంతమంది రెగ్యులర్‌గా తీసుకుంటారు. ఇక ఎండకాలంలో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. అలసట పోయేందుకు సోడా, కూల్‌డ్రింక్స్, ప్యాకేజ్డ్ ఫ్రూట్ జ్యూస్ ఇలా వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటారు.

సాధారణంగా పంచదార కలిపిన ఈ డ్రింక్స్ మంచివి కాదని తెలిసినా ఎన్నిరోజులు ఉంటామో తెలియదు. తాగకపోతే దాహానికి ఉక్కిరిబిక్కిరై ఇప్పుడే ఏదో అయ్యేలా ఉందని తాగుతారు. అలా తాగేవారు ఓ నిమిషం ఆలోచించండి. ఎందుకంటే రెగ్యులర్‌గా షుగర్ కలిపిన డ్రింక్స్ తాగితే బరువు పెరగడం వంటి సమస్యలే కాదు కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. గ్యాస్ట్రో హెప్ అడ్వాన్సెస్ జర్నల్‌లో పబ్లిష్ అయిన ఓ అధ్యయనం ఈ విషయాన్ని క్లియర్‌గా చెబుతోంది.

మీరు మెచ్చే కథనాలుఅందుకే రాప్తాడు నిందితుడిపై కాల్పులు జరిపాం.. హేమంత్ పరిస్థితి విషమంగా ఉంది: జిల్లా ఎస్పీ జగదీష్‌టీడీపీకి రాజీనామా చేసిన సీనియర్ నేత.. విజయసాయిరెడ్డి పార్టీలో చేరతానని ప్రకటన!

కూల్ డ్రింక్స్, షుగర్ కలిపిన డ్రింక్స్ తాగడం వల్ల వచ్చే సమస్యల గురించి అధ్యయనం జరిపిన శాస్త్రవేత్తలు ఈ విషయం గురించి చెబుతున్నారు. సుమారు 1,12,284 మందిపై సంవత్సరాలపాటు పరిశోధనలు జరిపారు. అందులో తేలిన విషయం ఏంటంటే అసలు షుగర్ డ్రింక్ తాగని వారితో పోలిస్తే కడుపు క్యాన్సర్ ప్రమాదం పెరిగినట్లుగా గుర్తించారు. ఈ పరిశోధనలో శాస్త్రవేత్తలు అన్నీ విషయాల్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నెలకి ఒక్కసారి తాగేవారిని ముందుగా అసలు షుగర్ డ్రింక్స్ తాగని వారితో పోల్చారు. అందులో గ్యాస్ట్రిక్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం వస్తుందని గుర్తించగా, రోజుకి కనీసం ఒకసారైనా తాగేవారికి మాత్రం కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదం 2.45 శాతం పెరిగింది. ఇక ఆడవారికి ఈ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. రోజూ షుగరీ డ్రింక్స్ తాగే ఆడవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం 3.04 రెట్లు పెరిగింది. ఇక్కడ పరిశోధకులు చెప్పేదేంటంటే ఆర్టిఫీషియల్ స్వీటనర్స్ ఉన్న డ్రింక్స్ అంటే డైట్ డ్రింక్స్, ఆర్టిఫీషియల్ స్వీటెన్డ్ బేవరేజెస్ తీసుకునేవారికి మాత్రం క్యాన్సర్ ప్రమాదం పెరగలేదు. కాబట్టి, డ్రింక్స్‌లో ఉండే ఫ్రక్టోజ్ వంటి అధిక చక్కర వల్లే క్యాన్సర్ వస్తుందని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అలా అని తాగమని సూచించడం కాదు. దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి మరికొన్ని పరిశోధనలు అవసరం.అయితే, ఇక్కడ డ్రింక్స్ మాత్రమే కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయని కాదు. అవి కూడా ఓ కారణమని చెబుతున్నారు ఎక్స్‌పర్ట్స్. సాధారణంగా ఉప్పు ఎక్కువగా ఉండే పచ్చళ్ళు నిల్వ చేసిన మీట్, ఎక్కువగా ఫ్రైడ్ ఫుడ్స్, జంక్ ఫుడ్, మైదా, షుగర్ డ్రింక్స్‌తో సమస్య వస్తుంది. సిగరెట్స్ తాగితే కడుపు పై భాగంలో క్యాన్సర్ పెరిగే అవకాశం పెరుగుతుంది. కాబట్టి, ఎప్పుడు కూడా సరైన ఆహారం తీసుకోవాలి. దీనికోసం మీరు మీ డైటీషియన్ సలహా తీసుకుని వారి సూచించిన ఫుడ్స్ తీసుకుంటే క్యాన్సర్‌తో పాటు మరెన్నో సమస్యల్ని కూడా దూరం చేసుకోవచ్చు.పంచదార కలిపిన షుగర్ డ్రింక్స్ బదులు, నీరు, కొబ్బరినీరు, మజ్జిగ నిమ్మరసంలు తీసుకోవచ్చు. పండ్ల రసాలు కూడా పంచదార కలపకుండా తీసుకుంటే మంచిది. నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లని పండ్ల రసాల బదులు తీసుకోవాలి.

టపాసులు కాల్చే ముందు చేయాల్సిన పనులేంటో తెలుసా? ఎలాంటి బట్టలు వేసుకోవాలంటే

దీపావళి రోజు పటాకులు పేల్చడం ఎంతో సరదాగా ఉంటుంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా చాలా మంది దీపావళి రోజు టపాసులు పేలుస్తుంటారు. అయితే, సంతోషాన్ని విషాదంగా మార్చుకోకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వేసుకునే దుస్తుల దగ్గర నుంచి టపాకాయలు కాల్చే ప్రాంతాల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఓ లుక్కేద్దాం.

దీపావళి సందడి దేశవ్యాప్తంగా మొదలైంది. ఇప్పటికే అనేక ఆఫీసు కార్యాలయాల్లో సంబరాలు చేసుకుంటారు. ఇక, దీపావళి అంటే విరజిమ్మే వెలుగులు, ఆనందోత్సాహాలు, బాణసంచా తళుకుల కలయిక. రాత్రి ఆకాశంలో రంగులు, శబ్దాల సందడి నింపే టపాసులే ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణ. ఇక, పిల్లల సంతోషం అంతా ఇంతా కాదు. రకరకాల టపాసుల కాల్చుకుంటూ ఎంతో సంబరపడతారు. అయితే, ఈ ఉత్సాహంతో పాటే బాధ్యత కూడా ఎంతో అవసరం. ప్రతి సంవత్సరం చిన్నపాటి అజాగ్రత్తల వల్ల కాలిన గాయాలు, కంటి సమస్యలు, ఊహించని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.అందుకే తగిన రక్షణ చర్యలు పాటించడం, పిల్లలపై ఓ కన్నేసి ఉంచడం వల్ల పండుగ సంతోషం విషాదంగా మారకుండా చూసుకోవచ్చు. శబ్ద, వాయు కాలుష్యాన్ని తగ్గించే గ్రీన్ క్రాకర్స్ ఎంచుకోవడం కూడా మన బాధ్యత. కొద్దిపాటి ప్రణాళిక, పర్యవేక్షణతో పండుగ సురక్షితంగా జరుపుకోవచ్చు. ఈ సారి నవంబర్ 8న దీపావళి రానుంది. దీపావళి రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేసుకోవాల్సిన దుస్తులు, పర్యావరణ స్నేహ గురించి తెలుసుకుందాం.గుర్తింపు పొందిన దుకాణాలు: బాణసంచాను లైసెన్స్ ఉన్న అధికారిక వ్యాపారుల వద్ద మాత్రమే కొనాలి. ప్యాకెట్లపై ముద్రించిన భద్రతా సూచనల్ని చదివి పాటించాలి.బహిరంగ ప్రదేశాల ఎంపిక: ఇళ్లు, విద్యుత్ తీగలు, వాహనాలు, మండే స్వభావం గల వస్తువులకు దూరంగా ఉండే బహిరంగ స్థలాల్లోనే బాణసంచా కాల్చాలి.నీటి బకెట్ సిద్ధం: టపాసులు కాల్చే ప్రదేశంలో ముందుగానే బకెట్ నీళ్లు లేదా ఇసుక బకెట్, వాటర్ పైప్ అందుబాటులో ఉంచుకోవాలి.పిల్లల పర్యవేక్షణ: పిల్లల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా టపాసులు కాల్చనివ్వకూడదు. పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి.ముఖ్యమైన విషయం: కాల్చిన బాణసంచా అవశేషాల్ని నిప్పురవ్వలు పూర్తిగా ఆరేలా నీటి తొట్టెలో లేదా తడి ఇసుకలో వేసి డిస్పోజ్ చేయాలి.?కాటన్ దుస్తులే మేలు: టపాసులు కాల్చే సమయంలో బిగుతుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. నైలాన్, పాలిస్టర్, సింథటిక్ దుస్తులు త్వరగా మంటలను అంటుకుంటాయి కాబట్టి వాటిని అస్సలు ధరించవద్దు.



పాదరక్షలు తప్పనిసరి: చెప్పులు లేదా బూట్లు లేకుండా ఖాళీ కాళ్లతో ఎప్పుడూ టపాసులు కాల్చొద్దు.

కళ్ల రక్షణ, జుట్టు కట్టుకోవడం: కళ్లలోకి నిప్పురవ్వలు పడకుండా సేఫ్టీ గ్లాసెస్ వాడటం మంచిది. పొడవాటి జుట్టు ఉన్నవారు వెనక్కి ముడి వేసుకోవాలి లేదా కప్పుకోవాలి.దూరం పాటించడం: టపాసుల్ని చేతితో పట్టుకుని కాల్చడం ప్రమాదకరం. పొడవాటి అగర్‌బత్తీలు లేదా ఫుల్జడీలతో వెలిగించి, వెంటనే తగినంత దూరం జరగాలి.

దీపావళికి ఇంటిని సరికొత్తగా మెరిపించే క్లీనింగ్ చిట్కాలు, వంటగదిలో తప్పనిసరిగా శుభ్రం చేయాల్సిన 7 ప్రదేశాలు!

ఇది చదివారా:దీపావళికి ఇంటిని సరికొత్తగా మెరిపించే క్లీనింగ్ చిట్కాలు, వంటగదిలో తప్పనిసరిగా శుభ్రం చేయాల్సిన 7 ప్రదేశాలు!శుభ్రత: టపాసులు కాల్చే ప్రాంతంలో ఎండుటాకులు, కాగితాలు, బట్టలు, గ్యాస్ సిలిండర్లు లేకుండా శుభ్రం చేసుకోవాలి.గట్టి ఉపరితలం: సిమెంట్ ఫ్లోరింగ్ లేదా గట్టి నేల పైనే టపాసులు ఉంచి వెలిగించాలి. బాల్కనీల్లో లేదా ఇరుకైన సందుల్లో కాల్చకూడదు.పెంపుడు జంతువుల సంరక్షణ: బాణసంచా శబ్దాలకు శునకాలు, ఇతర పెంపుడు జంతువులు తీవ్ర భయాందోళనలకు గురవుతాయి. వేడుకల సమయంలో వాటిని కిటికీలు మూసిన గదుల్లో సురక్షితంగా ఉంచాలి.దసరా + దీపావళి పండుగల వేళ ఇంటికి ఫెస్టివల్ లుక్ రావాలంటే చేయాల్సిన 5 మార్పులు!

ఇది చదివారా:దసరా ం దీపావళి పండుగల వేళ ఇంటికి ఫెస్టివల్ లుక్ రావాలంటే చేయాల్సిన 5 మార్పులు!గ్రీన్ క్రాకర్స్ వాడకం: తక్కువ పొగ, తక్కువ శబ్దాన్ని విడుదల చేసే పర్యావరణహిత 'గ్రీన్ క్రాకర్స్' (ధ్రువీకరించినవి) మాత్రమే వాడాలి.సమయ పాలన: సుప్రీంకోర్టు లేదా స్థానిక ప్రభుత్వాలు నిర్దేశించిన నిర్ణీత వేళల్లో కాల్చాలి.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

పట్టభద్రుల ఓటరు నమోదుకు 5 రోజులే గడువు

హైదరాబాద్:: మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఓటరు నమోదు ప్రక్రియ ముగియడానికి ఇంకా 5 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నెల 6వ తేదీ వరకు దరఖాస్తులను (ఫారం-18) సమర్పించవచ్చు. ఆదివారం నాటికి ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో మొత్తం 9.04 లక్షల దరఖాస్తులు అందాయి. ఇప్పటికే దీనిపై అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరికొన్ని రోజుల్లో గడువు ముగుస్తుండటంతో అర్హత గల వారు అప్లై చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గణాంకాలు ఇవే!మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 4.11 లక్షల దరఖాస్తులు రాగా, అందులో 68,657 దరఖాస్తులు తుది ఓటరు జాబితా కోసం అర్హత పొందాయి. 1,672 దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 3,40,788 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో 4.93 లక్షల దరఖాస్తులు అందగా, 1,39,082 దరఖాస్తులు ఆమోదం పొందాయి. 7,526 తిరస్కరించారు.



అలాగే 3,47,022 దరఖాస్తులు ఇంకా పరిశీలన దశలోనే ఉన్నాయి.కొన్ని జిల్లాల్లో మంచి స్పందనఎన్నికల అధికారులు ఇప్పటికే ఈ రెండు నియోజకవర్గాల్లో గ్రాడ్యుయేట్ల ఓటరు నమోదు శాతాన్ని పెంచడంపై, అలాగే దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయడంపై దృష్టి సారించారు. వారు సంబంధిత ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, అలాగే ఇతర నియమిత అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో గ్రాడ్యుయేట్ల ఓటరు నమోదుకు మంచి స్పందన లభిస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో స్పందన అంతంత మాత్రంగానే ఉంది. మరోవైపు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో బూత్ స్థాయి అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదు దరఖాస్తులపై తగినంత దృష్టి పెట్టడం లేదు.బీఎల్?ఓల అశ్రద్ధఅనేక చోట్ల, దరఖాస్తుదారులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన తర్వాత, దరఖాస్తు దారుడు ఉంటున్న చిరునామాను ధ్రువీకరించడానికి బీఎల్‌వో స్వయంగా అక్కడికి వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధన ఎక్కడా పాటించటం లేదు. బీఎల్?వోలు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లడం లేదు. కొన్ని సందర్భాల్లో వారు దరఖాస్తుదారులను తమ ఆధార్ కార్డు, ఫొటోను వాట్సప్ ద్వారా పంపమని అడుగుతున్నారు. లేదంటే ఏదో ఒక నిర్దిష్ట ప్రదేశానికి వచ్చి కలవమని సూచిస్తున్నారు. దీనివల్ల దరఖాస్తుదారులు అసౌకర్యానికి గురవుతున్నారు.ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు నవంబర్ 6న ముగుస్తుంది. నవంబర్? 25న ఓటరు ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేస్తారు. ఇక డిసెంబర్? 30 నాటికి తుది ఓటరు జాబితా విడుదలవుతుంది. నియోజకవర్గంపై సెలక్ట్? చేసుకుని ఫారమ్ 18ని ఎంచుకోండి.ఆ తర్వాత మీ గ్రాడ్యుయేట్? నియోజకవర్గాన్ని, అలాగే మీ జిల్లాను ఎంచుకోండి.మీ పేరు, ఇంటి పేరు, తండ్రి/భర్త పేరు, పుట్టిన తేదీ, లింగం వంటి వివరాలను నమోదు చేయండి.అవి నమోదు చేశాక విద్యకు సంబంధించిన వివరాలను నమోదు చేయాలి. మీరు డిగ్రీ పూర్తి చేసిన యూనివర్సిటీ పేరు, పాస్? అయిన సంవత్సరం నమోదు చేయాలి.ప్రస్తుతం మీరు నివసిస్తున్న ఇంటి నంబర్, వీధి, గ్రామం/ పట్టణం అలాగే జిల్లా వివరాలు నింపండి.ప్రస్తుతం మీకు ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు కార్డ్? నంబర్, ఆధార్ నంబర్ వివరాలను ఎంటర్ చేయండి.మీ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో(100 కేబీ), డిగ్రీ సర్టిఫికేట్/మెమో(200 కేబీ) కాపీలను అప్‌లోడ్ చేయండి.నోట్? చేసుకోండి లేదా ప్రింట్ తీసుకోండి. దీని ద్వారా భవిష్యత్తులో మీ అప్లికేషన్ స్టేటస్‌ను ట్రాక్ చేయవచ్చు.

బియ్యం బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు.. ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తాం

హైదరాబాద్, అక్టోబర్ 29: బియ్యం బ్లాక్ మార్కెట్ చేసేవారికి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బియ్యం స్మగ్లింగ్ చేసేవారిపై బైండోవర్ కేసులు బుక్ చేస్తున్నామని తెలిపారు. (గురువారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో బియ్యం ధరలు పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బియ్యం అక్రమ అమ్మకాలపై సమాచారంతో రైడ్స్ నిర్వహిస్తున్నామన్నారు. విజిలెన్స్ అధికారులతో కలిసి హైదరాబాద్‌తో పాటు



వివిధ చోట్ల తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. రైస్ ఇల్లీగల్ బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.స్టాక్‌కు మించి బియ్యం నిల్వ చేస్తే కేసులు పెడతామని స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. రైస్ మిల్లర్స్, హోల్ సేలర్స్, రీటైలర్స్‌ను పిలిచి బియ్యం ధరలు తగ్గించాలని చెప్తున్నామని అన్నారు. ధరలు ఎందుకు పెరుగుతున్నాయన్న దానిపై స్టడీ చేస్తున్నామని.. బియ్యం ధరలు తగ్గించని వారిపై కేసులు తప్పవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది అక్టోబర్ వరకు బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 28 ఎల్ఎమ్‌టీ స్టాక్స్ ఉన్నాయని తెలిపారు. 25 కేజీలకు బదులు 23, 24 కేజీల రైస్ బ్యాగ్‌లను అమ్ముతున్నట్లు సమాచారం వచ్చిందని.. అలాంటి వారి ట్రేడ్ లైసెన్స్‌లను రద్దు చేస్తామని సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు.

ఓపీఎస్, సీపీఎస్ కోరుతూ.. ఓయూలో 1500 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ర్యాలీ



హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యమిస్తోంది. సుమారు 1500 మంది బోధనేతర సిబ్బంది.. నవంబర్ 4వ తేదీన వర్సిటీలో భారీ ర్యాలీ తీయనున్నారు. వర్సిటీలో శ్రమదోపిడీ జరుగుతోందని నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ తన ప్రకటనలో ఆరోపించింది. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌ను బోధనేతర ఉద్యోగులు వ్యక్తం చేశారు. 2004 తర్వాత నియమితులైన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్జీవోస్, టెక్నికల్, ఎంప్లాయిస్ అసోసియేషన్లకు సంబంధించిన అన్ని ఇంటర్నల్ నోటిఫికేషన్లు ప్రమోషన్లను భర్తీ చేయాలన్నారు. ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్, సీపీఎస్ విధానాలను అమలు చేయాలని నాన్ టీచింగ్ ఉద్యోగులు కోరుతున్నారు. వర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు వరకు ఉద్యోగులు ర్యాలీ తీయనున్నారు.

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టివేత - నిందితుడు అరెస్ట్


సికింద్రాబాద్:సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా నకిలీ నోట్లు పట్టుబడిన ఘటన కలకలం రేపింది. జైపూర్ నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని ముంబయికి రైలులో రూ.60 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లను ఓ యువకుడు తరలిస్తున్నాడు. సికింద్రాబాద్‌లోని రైళ్లలో తనిఖీలు చేస్తున్న జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ఆదివారం సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో రైల్వే డీఎస్పీ జావేద్, ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.రూ.2.20 లక్షల కమీషన్ ఆశతోరాజస్థాన్ రాష్ట్రంలోని బికానెర్ జిల్లా కల్యాణ్సర్‌కు చెందిన శివరతన్ మహియా (19)కు నకిలీ నోట్ల సరఫరాదారు ఓంప్రకాష్ (25)తో పరిచయం ఏర్పడింది. నకిలీ కరెన్సీని రవాణా చేస్తే రూ.2.20 లక్షలు ఇస్తానని ఓంప్రకాష్ చెప్పడంతో శివరతన్ ఈ పనికి అంగీకరించాడు.రైలు ప్రయాణంలో



పోలీసుల నిఘాగత నెల 28న జైపూర్ రైల్వే స్టేషన్‌లో రూ.60 లక్షల విలువైన నకిలీ నోట్లను తీసుకుని మైసూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరాడు. గత నెల 30న అర్ధరాత్రి హైదరాబాద్?లోని కాచిగూడకు చేరుకున్నాడు. అనంతరం అక్కడ రాత్రి బస చేశాడు. మరుసటి రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు.జనరల్ బోగీలో పట్టుబడిన యువకుడుగత నెల 31న మహారాష్ట్రలోని ముంబయికి వెళ్లేందుకు ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కాడు. ఈ క్రమంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు రైళ్లలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. జనరల్ బోగీలో ఉన్న శివరతన్ వద్ద నకిలీ కరెన్సీని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. గతంలో అతడిపై రాజస్థాన్?లో క్రిమినల్? కేసులు ఉన్నట్లుగా ప్రాథమికంగా గుర్తించారు.పరారీలో ప్రధాన సరఫరాదారుపోలీసుల విచారణలో శివరతన్ తన నేరాన్ని అంగీకరించాడు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఓం ప్రకాష్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఓం ప్రకాష్?ను అరెస్టు చేసేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నకిలీ కరెన్సీ వెనుక ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు - ఈ నగరానికి ఏమైంది?

హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థాయి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రాక్టులో భాగంగా ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తున్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల



కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెల్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 స్టీలు బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో లైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధింత లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

'రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి'



చండూరు, నవంబర్ 02 : ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్రమైన కరువు ఏర్పడిన నేపథ్యంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరువు యాత్రలో భాగంగా సోమవారం చండూరు మండలం బంగారుగడ్డ గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను సిపిఐ బృందం పరిశీలించింది. గ్రామంలో సుంకరి లింగయ్య శాంభవి, సుంకరి రాములు పంట పొలంను పరిశీలించిన అనంతరం సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కరువును జాతీయ విపత్తుగా గుర్తించి ప్రజలను, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చండూరు మండలంలో 28 వేల ఎకరాల పైచిలుకు పత్తి, 2 వేల 500 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, అదేవిధంగా బంగారుగడ్డ గ్రామంలో 2,098 ఎకరాల పత్తి పంట సాగు చేయగా వరి పంటను 168 ఎకరాలలో సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది రూపాయల పెట్టుబడులుగా పెట్టిన రైతులు పంటలు చేతికందక నష్టాల పాలయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, తీర్పారు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి మాధవని విజయలక్ష్మి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, బండమీది వెంకన్న, గంట రమేష్, ఇరిగి సంజీవ పల్లె శంకరయ్య, మాజీ సర్పంచులు బోయపల్లి జంగయ్య, బోయపల్లి భిక్షమయ్య, జోగు రమేష్, లింగయ్య తలారి ముత్తయ్య పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్సిటీ కే-హబ్‌కు వృథా ఖర్చు..! కోట్ల భవనం నిరుపయోగం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 2 :



కాకతీయ యూనివర్సిటీలో కోట్ల రూపాయాలు వెచ్చించి నిర్మించిన కే-హబ్ వృథాగా మారింది. మూడేళ్ల క్రితం ఎంతో ఆర్భాటంగా హడావుడిగా ముగ్గురు మంత్రులు ప్రారంభించి చేతులు దులుపుకున్నారు. కేయూ వీసీ, రిజిస్ట్రార్ కే-హబ్ పేరిట కోట్ల రూపాయాల ధనం వృథాగా ఖర్చు చేశారని విద్యార్థులు మండిపడుతున్నారు. హైదరాబాద్ తర్వాత రెండో నగరమైన కేయూలో కే-హబ్ పేరిట కోట్ల రూపాయాలు కాంట్రాక్టర్, అధికారుల చేబుల్లోకి తప్పా విద్యార్థులకు ఉపయోగపడింది లేదని వాపోతున్నారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం, యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించడం, ఉపాధి అవకాశాలకు వారిని అనుసంధానం చేయడం వంటి లక్ష్యాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాకతీయ యూనివర్సిటీ కే-హబ్ భవనం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనం ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా, ఆశించినస్థాయిలో కార్యకలాపాలు ఎందుకు ప్రారంభం కాలేదనే ప్రశ్నలు వర్సిటీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. .? కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనం విద్యార్థులకు ఎంతమేరకు ఉంది..? అనే ప్రశ్నలకు వర్సిటీ యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


క్యూర్ పరిధిలో ఊరిస్తున్న అదృష్టం - కొందరు లబ్ధిదారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ లాటరీ తీయనున్న అధికారులు

సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంతో మంది లబ్ధి పొందారు. అయితే ఈ పథకాన్ని క్యూర్ పరిధిలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. దానికి అనుగుణంగానే సన్నాహాలు చేశారు. 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' కోసం వేలాది దరఖాస్తులు అందాయి. వీటిని పలు దశల్లో పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఎంపికైన వారిలో కొందరు ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల వెనక్కి తగ్గారు. దాంతో వారి స్థానంలో మరికొందరిని మళ్లీ లాటరీ తీసి ఎంపిక చేయనున్నారు.తప్పుకున్న లబ్ధిదారులు నిర్మించనున్న ఫ్లాట్ల సంఖ్యకు సరిపడా



లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, డబ్బు చెల్లించే సమయంలో కొందరు తప్పుకున్నారు. మొదటి దశలో ప్రకటించిన 16 నియోజక వర్గాల్లో ఒకటి-రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నింటిలోనూ మళ్లీ లాటరీ నిర్వహించాల్సి వచ్చింది. నియోజకవర్గంలో నిర్మించనున్న 480 ఫ్లాట్ల కోసం (సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140 ఫ్లాట్లు) లబ్ధిదారులను ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రతి నియోజకవర్గానికి గరిష్ఠంగా 120 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వెయిటింగ్ లిస్ట్?లో ఉంచారు. ఇలా చేసినప్పటికీ, అనేక నియోజకవర్గాల్లో ఫ్లాట్ల కోసం ఎంపికైన వారు అనర్హులుగా తేలారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవారిని వారి స్థానంలో చేర్చినప్పటికీ, మొత్తం ఫ్లాట్లకు సరిపడా లబ్ధిదారులు లేరు. దీనివల్ల మళ్లీ లాటరీ నిర్వహించడం అనివార్యమైంది.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీ లాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హులని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది. మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటరీ ప్రస్తుతం ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరించారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.

వైసీపీలో తీవ్ర మనోవేదన అనుభవించా.. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో తాను తీవ్రమైన మనోవేదన అనుభవించానని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ శ్రేయస్సు, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ పార్టీ అవతరించబోతున్నదని ఆయన ప్రకటించారు. సోవ ారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 11న తన కొత్తపార్టీ పేరును వెల్లడిస్తానని స్పష్టంచేశారు. టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు ఓవీ రమణ తన పార్టీలో చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. కొత్త పార్టీలో ఓవీ రమణ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారని విజయసాయిరెడ్డి వెల్లడించారు. తామిద్దరం గతంలో టీటీడీ బోర్డులో కలిసి పనిచేశామని, ఆ అనుభవంతో పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కాగా ఓవీ రమణ టీడీపీకి రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది. తాను విజయసాయి పార్టీలో చేరుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే రమణను విజయసాయి తన పార్టీలోకి స్వాగతించారు. ఇక నవంబర్ 11న 11 గంటల 11 నిమిషాలకు పార్టీని ప్రకటించడంపై వస్తున్న ట్రోల్స్‌పైనా విజయసాయి స్పందించారు.పండితులు సూచించిన ముహూర్త బలం ప్రకారమే ఆ సమయాన్ని ఎంచుకున్నామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా వ్యక్తంచేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత అన్ని జిల్లాల నుంచి చేరికలు ఉంటాయన్నారు.

రాప్తాడు దాడిలో గాయపడిన బాలిక ఆరోగ్యంపై మంత్రి లోకేశ్ కీలక అప్‌డేట్

అనంతపురం:రాప్తాడు జడ్పీ హైస్కూల్‌లో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య పరిస్థితిలో పురోగతి కనిపిస్తోందని వైద్యుల బృందం వెల్లడించినట్లు ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. బాలిక స్పృహలో ఉందని, తల్లి ఆమెను పరామర్శించిందని తెలిపారు. వైద్యుల సూచనలను అర్థం చేసుకుని స్పందిస్తోందని వివరించారు. పరిస్థితి ఇలాగే మెరుగుపడితే గురువారం సాయంత్రం వెంటిలేటర్ సపోర్ట్ తొలగించే అవకాశం ఉందని వైద్యులు భావిస్తున్నట్లు చెప్పారు. బాలిక త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇదే ఘటనలో గాయపడిన మరో బాలిక లక్ష్మి ధైర్యసాహసాలను లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఓ వ్యక్తి రంపంతో పాఠశాలలోకి ప్రవేశించి దాడికి పాల్పడిన సమయంలో లక్ష్మి భయపడి



పారిపోకుండా తన స్నేహితురాలిని కాపాడేందుకు ముందుకు వెళ్లిందని తెలిపారు. ఆమెను రక్షించే ప్రయత్నంలో తాను కూడా తీవ్రంగా గాయపడిందని పేర్కొన్నారు. తనను తాను కాపాడుకునే అవకాశం ఉన్నా.. స్నేహితురాలికి అండగా నిలిచిందని ప్రశంసించారు.ప్రస్తుతం ఇద్దరు బాలికలూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని లోకేశ్ తెలిపారు. లక్ష్మికి కూడా మెరుగైన వైద్యం అందిస్తున్నామని, రెండు కుటుంబాలకూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని ఏ పాఠశాల తరగతి గదిలోనూ చిన్నారులు అభద్రతకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.టెన్త్ విద్యార్థినిపై దాడి ఘటన అనంతరం దాదాపు రెండు రోజుల తర్వాత రాప్తాడు జిల్లా పరిషత్ హైస్కూల్ పునఃప్రారంభమైంది. హైస్కూల్‌లో దాదాపు 350 చదువుతున్నారు. అయితే పదవ తరగతి విద్యార్థినిపై దాడి ఘటన నేపథ్యంలో పాఠశాలకు విద్యార్థుల హాజరుశాతం తగ్గింది. 350 మందికి పైగా విద్యార్థుల్లో కేవలం 10 మంది విద్యార్థినీ విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. దీంతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం, తల్లిదండ్రుల్లో భరోసా నింపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో 20 కౌన్సిలింగ్ బృందాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. కౌన్సిలర్లు .. విద్యార్థినీ విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి మరీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. మరోవైపు ఇతర వ్యక్తుల నుంచి ఏదైనా ప్రమాదం నుంచి కాపాడుకోవడంపై విద్యార్థుల్లో సెల్ఫ్ డిఫెన్స్‌పైనా అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

ముంచుకొస్తున్న మురసు తుఫాన్.. అప్రమత్తమైన ప్రభుత్వం

అమరావతి:అమరావతి, నవంబర్ 02: మురసు తుఫాన్ ముంచుకొస్తుంది. నేటి సాయంత్రం నెల్లూరు – ఒంగోలు మధ్య ఈ తుఫాన్ తీరం దాటనుంది. దీంతో కృష్ణా, పెన్నా బేసిన్లలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాలపై మురసు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపించనుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఆర్టీజీఎస్ (ూ+ూ) నుంచి సీఎం చంద్రబాబు నాయుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. అలాగే వివిధ శాఖల మంత్రులు.. ఆయా శాఖల ఉన్నతాధికారులతో వరుసగా సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.48 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ: మంత్రి గొట్టిపాటితుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 48 గంటల్లో విద్యుత్



పునరుద్ధరణ జరగాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పొరుగు రాష్ట్రాల నుంచి అదనపు సిబ్బంది, యంత్రాలు తెప్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 24 గంటలు 1912 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో డివిజన్ల వారీగా కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఫ్లడ్ కంట్రోల్ సెల్స్ ఏర్పాటు: మంత్రి నిమ్మలరాష్ట్రాల నుంచి అదనపు సిబ్బంది, యంత్రాలు తెప్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రిజర్వాయర్లలో నీటి ప్రవాహాలను ప్రతి రెండు గంటలకూ ఒకసారి గమనించాలని అధికారులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖల సమన్వయంతో ఫ్లడ్ కంట్రోల్ సెల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాగులు, వంకల వద్ద జన సంచారాన్ని నిలిపివేయాలని సూచించారు. తుఫాన్ వేళ.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.


ఏపీ ఎన్నికల సంఘంపై వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి : ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబు కు తొత్తుగా మారిపోయిందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ విమర్శించారు. ఆదివారం ఏపీలో జరిగిన పురపాలక ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై సోమవారం ట్వీట్ చేశారు. ఎన్నికల్లో అక్రమాలకు ఎస్ఈసీ ఎంతలా అండగా నిలుస్తోందో చెప్పడానికి పులివెందులలో 80 పోలింగ్ బూత్‌ల్లో 70 చోట్ల వైయస్సార్‌సీపీకి చెందిన ఏజెంట్లను లేకుండా చేసిన ఘటనలే ప్రత్యక్ష సాక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల అధికారులు, పోలీసుల అండదండలతో బయట ప్రాంతాలనుంచి వచ్చిన టీడీపీ గూండాలు స్వైరవిహారం చేశారని ఆరోపించారు. వైసీపీకి చెందిన ఏజెంట్లు, బూత్‌ల్లోకి పోకుండా దాడులు చేసి, ఇంకొన్నిచోట్ల ఏజెంట్లను పోలింగ్ కేంద్రాల నుంచి బయటకు లాగేశారని పేర్కొన్నారు. ఓటర్ల నుంచి స్లిప్పులు లాక్కుని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్ చేశారని వివరించారు. ఈ దారుణాలకు సంబంధించిన వీడియో ఆధారాలు చాలా స్పష్టంగా ఉన్నాయన్నారు. 70 బూత్‌ల్లో అక్రమాలు జరిగితే, దాడులు చేసి, అక్కడనుంచి ఏజెంట్లనే తరిమేస్తే, కేవలం 4 బూత్‌ల్లో మాత్రమే రీపోలింగ్‌కు ఆదేశించి చేతులు దులుపుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.కడప, అనంతపురం, తిరుపతి, కర్నూలు, చిత్తూరు, ఒంగోలు, గుంటూరు, నెల్లూరు, విశాఖపట్నం, విజయవాడ కార్పొరేషన్లలోతో సహా పలు మున్సిపాల్టీల్లోనూ యథేచ్ఛగా ఎన్నికల అక్రమాలు జరిగాయని వివరించారు.

రాప్తాడు నిందితుడిపై కాల్పుల ఘటనపై ఏపీ హైకోర్టులో పిటిషన్

అమరావతి : అనంతపురం జిల్లా రాప్తాడు ( ) నిందితుడు హేమంత్ (పై పోలీసులు జరిపిన కాల్పులపై ఏపీ హైకోర్టులో ఓ న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. అతడిని ఆసుపత్రిలోకి ఈడ్చుకెళ్లిన వ్యవ హారంపై స్వతంత్ర విచారణ జరిఎ ించాలని కోరారు. నిందితుడుపై ఆరు రౌండ్ల కాల్పులు జరపాల్సిన అవసరం ఏమిటి ? కాల్పుల సమయంలో నెలకొన్న పరిస్థితులు ఏమిటో తెలియజేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.నిందితుడి కాళ్లకు బుల్లెట్ గాయాలతో పాటు ముఖంపై కూడా గాయాలు అయ్యాయని తెలిసింది. అవి ఎలా ఏర్పడ్డాయి, వాటికి కాల్పులతో సంబంధం ఉందా? అటవీ ప్రాంతంలో పడిపోవడం వల్లే గాయాలయ్యాయన్న పోలీసుల వివరణలో వాస్తవమెంత అనే



అంశాలను వైద్య, ఫోరెన్సిక్ ఆధారాలతో నిర్ధారించాలని కోరారు. గాయపడిన వ్యక్తిని తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఆసుపత్రిలోకి ఈడ్చుకెళ్లడం వల్ల అతడి గాయాలు మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉందని, వీటిపై విచారణ జరపాలని పిటిషనర్ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.అనంతపురం జిల్లా రాప్తాడు ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న బాలికపై శనివారం ఎలక్ట్రిక్ రంపంతో విచక్షణారహితంగా దాడి చజాగ్రత్తలు తీసుకోకుండా ఆసుపత్రిలోకి ఈడ్చుకెళ్లడం వల్ల అతడి గాయాలు మరింత తీవ్రం అయ్యేేసి తీవ్రంగా గాయపరిచాడు. అడ్డువచ్చిన మరో విద్యార్థినిపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన బాధిత బాలిక ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నది.

ఏపీపై మురసు ఎఫెక్ట్ – పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలు

అమరావతి:మురసు తుపాను ప్రభావంతో ఏపీలో పలు జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. తెల్లవారు జాము నుంచే వానతో ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపైకి నీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మరోవైపు అర్నబ్ మిగిల్చిన నష్టం నుంచి కోలుకోకముందే మళ్లీ వాన రావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేడు నెల్లూరు జిల్లాలోని విద్యాసంస్థలు, విజయనగరం జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. అధికారులు ఎప్పటికప్పుడు తుపాను పరిస్థితి అంచనావేస్తూ తగు సూచనలు చేస్తున్నారు.విజయనగరం జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. గంట్యాడ మండలంలో జోరుగా వర్షం పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. డెంకాడ, వేపాడ, చీపురుపల్లి మండలాల్లోనూ చిరుజల్లులు కురుస్తున్నాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విజయనగరం జిల్లాలో పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు తెలిపారు.అప్రత్తమైన అధికారులు : పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో ఓ మోస్తరు వర్షం కురుస్తోంది. పార్వతీపురం, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లోనూ తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా నాగావళి నదిలో నీటి ప్రవాహం



పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తీరప్రాంతాల ప్రజలు నదిలోకి వెళ్లవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. తుపాను పరిస్థితిపై సబ్ కలెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, జి.సిగడాం, సారవకోట, జలుమూరు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తుపాను నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్, తాగునీరు, వైద్యసేవలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చిరుజల్లులతో కూడిన వర్షం పడుతోంది. కొయ్యూరు, చింతపల్లి, జీకే వీధి, జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట మండలాల్లో వాన కురుస్తోంది.కాకినాడ జిల్లావ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వానకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రధాన రహదారులు, ముఖ్య కూడళ్లలో వర్షపు నీరు నిలిచిపోయింది. శాంతినగర్, సాంబమూర్తి నగర్, పెద్ద మార్కెట్, గుడారిగుంట, సురేష్ నగర్, శశికాంత్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాలు నీట మునిగాయి. ప్రత్తిపాడు, కత్తిపాడులో, పిఠాపురంలో వర్షం పడింది.తునిలో భారీ వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి ఎడతెరపి లేకుండా కురిసిన వానకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రైతు బజారులో వాన నీరు నిలబడటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జోరువానలో తడుస్తూనే అరటి వ్యాపారులు వ్యాపారాలు కొనసాగించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, అంబాజీపేట ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా జిల్లాలో చిరుజల్లులు పడుతున్నాయి.రాజమహేంద్రవరం సహా తూర్పుగోదావరి జిల్లాలోతుపాను తీవ్రతను కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యేక అధికారుల పర్యవేక్షిస్తున్నారు. ఈ మేరకు గూడూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవసర సహాయం కోసం నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో 0861-2331261, వాట్సాప్ 7995576699 నంబర్లను అందుబాటులో ఉంచారు.విద్యుత్ శాఖ కంట్రోల్ రూమ్ నంబర్లు : మరోవైపు మురసు తుపాను నేపథ్యంలో పలు జిల్లాల్లో విద్యుత్‌శాఖ కంట్రోల్ రూమ్ నంబర్లను ఏర్పాటుచేసింది. సహాయం కోసం సంప్రదించాలని సూచించింది. టోల్ ఫ్రీ నంబర్ 1912ను కూడా అందుబాటులో ఉంచింది. ప్రజలు తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను తాకకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

పులివెందుల పులి అన్నారు.. ఓటేయకుండా వెళ్లారు

అమరావతి:పులివెందులలో ఓటు హక్కు వినియోగించుకోని జగన్ ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమన్న అచ్చెన్నాయుడు ఓటమి భయంతోనే వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని విమర్శ పులివెందుల పులి అని గొప్పలు చెప్పుకునే వైసీపీ అధినేత జగన్ తన సొంత నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుదిరిగారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఇది జగన్ రాజకీయ పిరికితనానికి నిదర్శనమని, ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకే ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై ఆయన స్పందించారు.ఐదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన వ్యక్తి, కనీసం తన ఓటు హక్కును కూడా వినియోగించుకోలేకపోవడం సిగ్గుచేటని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోవడం చేతకాక, హింసాత్మక వాతావరణం సృష్టించి లబ్ధి పొందాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వస్తుంటే వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు, బెదిరింపులతో భయోత్పాతానికి పాల్పడుతున్నాయని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని, బాధ్యులపై



కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పులివెందుల జగన్ కుటుంబానికి రాజకీయ జాగీరు కాదని, అక్కడి ప్రజలు ఎవరికీ బానిసలు కారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలను భయపెట్టి ఓట్లు పొందే రోజులు పోయాయన్నారు. ఓటు వేయడానికి వచ్చి, అది కూడా చేయకుండా వెనుదిరిగిన వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని జగన్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. పులివెందులలో ఫ్యాక్షన్ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

జగన్ చేసిన పని దేశ చరిత్రలో ఇదే తొలిసారి



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయకపోవడంపై టీడీపీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య విమర్శలు గుప్పించారు. ఓటు వేసేందుకు బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన జగన్.. ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారని మండిపడ్డారు. ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడు ఇలా ఓటింగ్‌ను బహిష్కరించడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారని వర్ల పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి బెయిల్‌పై జగన్ ప్రశ్నలు లేవనెత్తడాన్ని వర్ల ప్రస్తావించారు. బెయిల్‌పై ఉన్న దస్తగిరి ఎన్నికల వేళ బయట ఎలా తిరుగుతున్నారని ప్రశ్నించిన జగన్.. తానూ 14 ఏళ్లుగా షరతులతో కూడిన బెయిల్‌పైనే ఉన్నారనే విషయాన్ని గ్రహించాలని చురకలు అంటించారు. జగన్‌పై రూ.43 వేల కోట్ల ప్రజాధనం దోపిడీకి సంబంధించి 12 సీబీఐ ఛార్జిషీట్లు ఉన్నాయని, అయినా బెయిల్‌పై ఉండి ముఖ్యమంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. పులివెందులలో తన పిన్ని ఓడిపోతున్నారనే మానసిక వేదనతోనే జగన్ నిన్న ఆ విధంగా ప్రవర్తిస్తూ ఆరోపణలు చేశారని అన్నారు. పులివెందులలో జరిగిన ఘటనలపై సీరియస్ యాక్షన్ తీసుకోలేదని ఫిర్యాదు చేసినట్లు వర్ల తెలిపారు.

ఢిల్లీలో కఠినంగా కాలుష్య నియంత్రణ చర్యలు.. ఒక్కరోజే రూ.60 లక్షల జరిమానాలు

న్యూఢిల్లీ: : ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనాల యజమానులకు భారీగా జరిమానాలు విధించారు. వింటర్ యాక్షన్ ప్లాన్ అమల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం రూ.68.4 లక్షల జరిమానా వేశారు. ఆరోజు దాదాపు 15 వేల వాహనాలను తనిఖీ చేశారు. 1539 వాహనాలను బార్డర్ పాయింట్ల తిప్పి పంపారు. పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (పీయూసీసీ) ఉల్లంఘనల కింద 566 చలానాలు జారీ చేశారు. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వం ఒక నివేదికను విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం.. పీయూసీసీ ఉల్లంఘనలకు రూ.56.6 లక్షలు, సరిహద్దుల వద్ద ఆంక్షల ఉల్లంఘనలకు రూ.2 లక్షలు, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినందుకు రూ.9.8 లక్షల మేర జరిమానా వేశారు. ఆదివారం 14,930 వాహనాలను ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. వాటిలో 1400 వెహికల్స్‌ను వెనక్కి పంపారు. 62 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వెనక్కి పంపిన వాహనాల్లో 140



తేలికపాటివి కాగా, 54 లైట్ కమర్షియల్ వెహికల్స్, 95 హెవీ గూడ్స్ వెహికల్స్, 34 బస్సులు ఉన్నాయి. దీపావళి పండగ సందర్భంగా దిల్లీ-చీజ= ప్రాంతంలో పర్యావరణ హిత బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. కేవలం నవంబర్ 7, 8 తేదీల్లో అది కూడా ఉదయం 6నుంచి 7గంటల వరకు, మళ్లీ సాయంత్రం 8నుంచి 10గంటల మధ్య మాత్రమే హరిత టపాసులు పేల్చుకోవాలని స్పష్టంచేసింది. ఆస్పత్రులు, నర్సింగ్‌హోమ్‌లు, విద్యా సంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రాథమిక, జిల్లా ఆరోగ్య కేంద్రాలతోపాటు సైలెన్స్ జోన్‌లుగా నోటిఫై చేసిన అన్ని ప్రాంతాలకు 300 మీటర్ల పరిధి లోపు ఎలాంటి క్రాకర్స్ పేల్చడానికి అనుమతి లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. బేరియంతో తయారైన బాణాసంచాతో పాటుగా గ్రీన్‌క్రాకర్స్‌గా ధ్రువీకరించని బాణాసంచా విక్రయాలను ఎట్టిపరిస్థితుల్లో జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అలాగే హండ్రెడ్ వాలా, తౌజండ్ వాలా వంటి మాలల వంటి టపాసులను పేల్చకుండా చూడాలని ఆదేశించింది. నవంబర్ 9 నుంచి టపాసులపై మళ్లీ పూర్తి స్థాయి నిషేధం అమల్లోకి వస్తుందని పేర్కొంది.అలాగే 1423 టూ వీలర్లు, త్రీ వీలర్లను చెక్ చేసి 789 వాహనాలను వెనక్కి పంపారు. వాటిలో 38 వెహికల్స్ సీజ్ చేశారు.కాగా.. కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్, ఎలక్ట్రిక్ వాహనాలు, అత్యవసర సర్వీసుల కోసం ఉపయోగించే వాహనాలకు ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. వింటర్ యాక్షన్ ప్లాన్ ఆంక్షలు ఈనెల 1 నుంచి వచ్చే ఫిబ్రవరి 28 వరకు అమల్లో ఉంటాయి. ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు వింటర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు.: కాంగ్రెస్

లాలూను కలిసిన సోనియా గాంధీ.



న్యూఢిల్లీ: ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ కలిశారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే యూపీఏ పాలన, విధానాలను గుర్తు చేసుకున్నట్లు వారు వెల్లడించారు.సోమవారం ఢిల్లీలోని ఆర్జేడీ ఎంపీ మీసా భారతి నివాసంలో లాలూను సోనియా గాంధీ కలిశారు. ఈ విషయాన్ని ఎక్స్ పోస్ట్ ద్వారా లాలూ తెలిపారు. 'గౌరవనీయులైన సోనియా గాంధీ మా నివాసానికి వచ్చి, నా ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత రోజులకు సంబంధించిన జ్ఞాపకాలు మళ్లీ గుర్తుకొచ్చాయి' అని పేర్కొన్నారు.కాగా, యూపీఏ ప్రభుత్వ హయాంలో యువత, రైతులు, సైనికులు, సామాన్యుల కోసం పారదర్శకమైన ప్రజా సంక్షేమ పథకాలను తాము అమలు చేశామని లాలూ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ, ఆర్టీఈ, ఆర్టీఐ వంటి చట్టాల ద్వారా దేశ ప్రజలను శక్తివంతులను చేశామని ఆయన గుర్తు చేశారు. 'మన్మోహన్ సింగ్ నాయకత్వంలో బీహార్ అభివృద్ధి కోసం లక్షా నలభై ఐదు వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను మేం అందించాం' అని ఆ పోస్ట్‌లో లాలూ పేర్కొన్నారు.మరోవైపు ఆర్జేడీ నేత, లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులు కూడా ఈ సందర్భంగా అక్కడ ఉన్నారు. మరునాడే సోనియా గాంధీ, లాలూ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకున్నది.

:హైకోర్టులో బేషరతు క్షమాపణలు చెప్పిన ఇమ్రాన్ ఖాన్

న్యూఢిల్లీ: సర్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో నటుడు ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ కేసులో ఆయన ముంబై హైకోర్టు ముందు బేషరతు క్షమాపణలు చెప్పారు. అమెరికా పౌరుడివై ఉండి ఎలా నిరసనల్లో పాల్గొన్నావని కోర్టు ఆయన్ను మందలించింది. చీఫ్ జస్టిస్ మహేశ్ చంద్ర నేతృత్వంలో బెంచ్ ఆ కేసును విచారించింది. ఒకవేళ భారతీయ వ్యక్తి అమెరికాలో నిరసన చేపడితే, అప్పుడు ఆ దేశం ఎలా రియాక్ట్ అయి ఉండేదని కోర్టు ప్రశ్నించింది. నిరసన ప్రదేశానికి ఎందుకు వెళ్లావని కోర్టు అడిగింది. భారత పౌరుల హక్కులు, ఓసీఐ కార్డు హోల్డర్ల మధ్య చాలా తేడా ఉందని, నిరసనల కోసం అక్కడకు వెళ్లావా లేక మరేదైనా పని ఉందా అని కోర్టు ప్రశ్నించింది.నిరసనలతో సంబంధం లేదని ప్రకటన చేయాలని కోర్టు పేర్కొన్నది. ఎందుకంటే నిరసన అనేది సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా జరుగుతోందని, దానికి మీకు ఎటువంటి సంబంధం లేదని కోర్టు చెప్పింది. మీరు భారతీయ పౌరుడు కాదు కాబట్టి, ఆ



నిరసనల్లో పాల్గొనడం చట్ట వ్యతిరేకం అవుతుందని కోర్టు పేర్కొన్నది. ఒకవేళ అమెరికాలోనే భారతీయ పౌరుడు నిరసనలో పాల్గొని ఉంటే, అప్పుడు ఆ వ్యక్తిని తక్షణమే విమానం ఎక్కించేవాళ్లు అని కోర్టు అభిప్రాయపడింది.ఇమ్రాన్ ఖాన్ క్షమాపణలు చెప్పడంతో ఈ కేసులో విచారణను డిసెంబర్ 7వ తేదీకి వాయిదా వేశారు. అక్టోబర్ 28వ తేదీలోగా ఇమ్రాన్ దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ శాఖ గతనెలలో ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

బెడిసికొట్టిన బీజేపీ ప్రచారం- దిల్లీలో వ్యాపారాలు యథాతథం

న్యూఢిల్లీ:దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీ రాజకీయ విమర్శలకు వేదికగా మారింది. ఈ కార్యక్రమం వల్ల నగరంలోని వ్యాపారాలు దెబ్బతింటాయని, మార్కెట్లు మూతపడే అవకాశం ఉందని బీజేపీ చేసిన ప్రచారాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. దిల్లీలో ఆదివారం దుకాణాలు యథావిధిగా తెరిచి ఉండటంతో పాటు వ్యాపార కార్యకలాపాలు కూడా కొనసాగాయని పేర్కొంటోంది. బీజేపీ ప్రచారం పటాపంచలైందని విమర్శించింది. ప్రజలను భయపెట్టి ప్రతిపక్షాల కార్యక్రమానికి దూరంగా ఉంచాలన్న ప్రయత్నం విఫలమైందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ల ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్? చేశారు.'బీజేపీ ప్రచారం బెడిసికొట్టింది. దిల్లీలోని మార్కెట్లు తెరిచే ఉన్నాయని, రాజకీయ కార్యక్రమాల కారణంగా వ్యాపారాలకు నష్టం జరుగుతుందన్న ప్రచారం అవాస్తవం. ఇండియా కూటమి నిర్వహించిన భారీ ర్యాలీకి ప్రజలు హాజరుకాకుండా



అడ్డుకునేందుకు, ఆ కార్యక్రమం ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అధికార పార్టీ ప్రయత్నించింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు దిల్లీకి వస్తే స్థానిక మార్కెట్లలో కొనుగోళ్లు కూడా చేస్తారు. తద్వారా వ్యాపారులకు మేలు జరుగుతుంది. కానీ దీనికి భిన్నంగా వ్యాపారాలు దెబ్బతింటాయంటూ తప్పుడు ప్రచారం చేశారు. పెద్ద వ్యాపార సంస్థలకే కాకుండా చిన్న దుకాణదారులు, వీధి వ్యాపారుల వద్ద కూడా ప్రజలు కొనుగోళ్లు చేశారు. దీనివల్ల స్థానిక వ్యాపార కార్యకలాపాలు కొనసాగడంతో పాటు చిన్న వ్యాపారులకు కూడా ప్రయోజనం కలిగింది' అని జైరాం రమేశ్ అన్నారు. బీజేపీపై రాజకీయ విమర్శలుదేశంలో కీలకంగా చర్చకు వస్తున్న ఓటు చోరీ ఆరోపణలు, ఎన్నికల సంఘం జవాబుదారీతనం వంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అధికార పార్టీ ఈ ప్రచారానికి తెరతీసిందని జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు, ఇండియా కూటమి ర్యాలీకి ప్రజలు రాకుండా నిరుత్సాహపరిచేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. బీజేపీ వ్యాప్తి చేసిన తప్పుడు ప్రచారాన్ని దిల్లీ ప్రజలు తమ చర్యలతో తిప్పికొట్టారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే నిరసన కార్యక్రమానికి మద్దతు ఇస్తూనే స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేయూతనిచ్చారని ప్రశంసించారు. వ్యాపారులు, దుకాణదారులు, దిల్లీ పౌరులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్య గొంతుకను భయపెట్టడం ద్వారా లేదా ప్రచార వ్యూహాలతో అణచివేయడం సాధ్యం కాదని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. గత 12 ఏళ్లుగా బీజేపీ అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలను ప్రజలు గమనిస్తున్నారని, ఇకపై అలాంటి ప్రచారాలను నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు.రాహుల్ పిలుపుతో మార్కెట్లలో కొనుగోళ్లుఇండియా కూటమి ర్యాలీ వల్ల వ్యాపారానికి నష్టం వాటిల్లితుందని ట్రేడర్? సంస్థ రాహుల్ గాంధీ లేఖ రాసింది. ర్యాలీని వాయిదా వేసుకోవాలని కోరింది. అయితే దీపావళి పండుగ నేపథ్యంలో దిల్లీకి వచ్చిన ప్రజలు స్థానిక వ్యాపారులకు అండగా నిలవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముందుగానే పిలుపునిచ్చారు. శనివారం రాత్రి సామాజిక మాధ్యమాల వేదికగా ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఇ బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో పాటు ఓటర్ల హక్కుల పరిరక్షణ, ఎన్నికల సంఘం బాధ్యతలపై ప్రశ్నలు లేవనెత్తారు. బీజేపీని అధికార పీఠం నుంచి దించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

పంజాబ్ ఎన్నికల వేళ ఆప్‌నకు షాక్ - బీజేపీలో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలు

పంజాబ్: పంజాబ్‌లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. 2027 అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ పార్టీకి చెందిన ముగ్గురు నేతలు బీజేపీలో చేరారు. మాజీ ఐపీఎస్ అధికారి, అమృత్‌సర్ నార్త్ మాజీ ఎమ్మెల్యే కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్‌తో పాటు హర్మీత్ సింగ్ పఠాన్‌మాజ్రా, చేతన్ సింగ్ జౌరమాజ్రా సోమవారం కాషాయ కండువా కప్పుకొన్నారు. ఇప్పటికే పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విమర్శలు గుప్పించిన ఈ నేతలు ఒకేసారి బీజేపీలో చేరడం పంజాబ్ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఎన్నికల సన్నాహాల్లో నిమగ్నమైన ఆప్‌కు ఈ పరిణామం కొత్త సవాలుగా మారింది.పఠాన్‌మాజ్రా పటియాలా జిల్లాలోని సనౌర్ నియోజకవర్గానికి, జౌరమాజ్రా సమానా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. వీరిద్దరిపై పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఆప్



నాయకత్వం సస్పెన్షన్ వేటు వేసింది. దీంతో వారు పార్టీకి రాజీనామా చేశారు. ఇద్దరు ఎమ్మెల్యేల రాజీనామాల నేపథ్యంలో వారి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆప్ గతంలో ప్రకటించింది. పార్టీ మారిన నేతలపై అనర్హత వేటు వేయాలని కోరేందుకు సిద్ధమైంది. అయితే తాజా చేరికలతో ఈ వ్యవహారం మరింత రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ సోమవారం పంజాబ్ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించారు. ఆప్ నుంచి 2025 జూన్ 29న ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. అప్పటి నుంచి పార్టీ నాయకత్వం, ప్రభుత్వ విధానాలపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.పంజాబ్ ఫస్ట్'- విజయ్ ప్రతాప్ వ్యాఖ్యలుబీజేపీలో చేరడానికి ముందు కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ అమృత్‌సర్ ప్రజలను ఉద్దేశించి ఎక్స్ వేదికగా సందేశం ఇచ్చారు. తనకు ప్రజలు అందించిన ప్రేమ, గౌరవానికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పంజాబ్ ప్రస్తుతం మాదకద్రవ్యాల సమస్య, బెదిరింపులతో వసూళ్లు, గ్యాంగ్‌స్టర్ల కార్యకలాపాలు, అవినీతి వంటి సమస్యలతో సతమతమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వీధులు, కాలనీల రాజకీయాలు, ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలతో కలిసి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి స్వచ్ఛమైన రాజకీయాలు, పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన ఏకైక లక్ష్యం 'పంజాబ్ ఫస్ట్' అని స్పష్టం చేశారు. వ్యక్తిగత ప్రయోజనాలకు తావులేదని పేర్కొన్నారు.2027 ఎన్నికలకు ఆప్ తొలి జాబితాఅసెంబ్లీ స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్‌కు కోట్‌కపురా టికెట్ కేటాయించింది. ప్రస్తుతం జైలులో ఉన్న మంత్రి సంజీవ్ అరోరాకు లూధియానా వెస్ట్ నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించింది. ల్లో కుల్దీప్ సింగ్ ధాలివాల్‌కు అజ్నాలా, బల్వార్ సింగ్‌కు కర్తార్‌పూర్, జై కృష్ణ సింగ్ రౌరీకి గర్హ్‌శంకర్, కుల్వంత్ సింగ్‌కు ఎస్ఏఎస్ నగర్, లాభ్ సింగ్ ఉగోకేకు భదౌర్ స్థానాలను కేటాయించింది.

కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల బాదుడు.. నవంబర్ 5 నుంచి కొత్త రేట్లు!



బెంగళూరు : కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ప్రజలపై మరో బాదుడుకు సిద్ధమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్టీసీ బస్సు చార్జీలు ఈనెల 5 నుంచి పెరుగుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బైరతి సురేశ్ ఆదివారం వెల్లడించారు. ఏడాదిలో ప్రభుత్వం ఐదుసార్లు డీజిల్ ధరలను పెంచడంతో నాలుగు కార్పొరేషన్లకు రూ.2 వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇప్పటికే సంస్థలు రూ.9,000 కోట్ల నష్టాలలో కూరుకుపోయి ఉన్నాయని చెప్పారు.ఈ పరిస్థితుల్లో టికెట్ చార్జీలు తప్పక పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ధరలు పెంచే అధికారాన్ని ముఖ్యమంత్రి రవాణా శాఖకే అప్పగించిన క్రమంలో గత వారం మంత్రివర్గం సమావేశమై బస్ చార్జీల పెంపుపై చర్చించిందని తెలిపారు. అయితే చార్జీలు ఎంత నవంబర్ 4న నిర్ణయం తీసుకుంటామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అందజేసే శక్తి కారణంగా, పురుష ప్రయాణికుల శాతం 48 నుంచి 36 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీ నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఢిల్లీ: ఎన్సీఎల్టీ , ఎన్సీఎల్ఏటీ (పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీలను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రైబ్యునళ్ల స్వయంప్రతిప త్తిపై ప్రశ్నలు సంధిస్తూ, కాంట్రాక్టు నియామ కాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందుల కు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా కాంట్రాక్టు నియామకాలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు.యూపీఎస్సీ , ఎస్ఎస్సీ ద్వారా పారదర్శకంగా, క్రమబద్ధమైన నియామకాలు చేపట్టాలని సీజేఐ సూచించారు. ట్రైబ్యునళ్ల అధ్యక్షులకే నియామకాల విషయంలో పూర్తి స్వయంప్రతిపత్తి ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ట్రైబ్యునళ్లను తన ఆధీనంలో ఉంచుకోవాలని చూడటం శోచనీయమని సీజేఐ ధర్మాసనం మండిపడింది. తాత్కాలిక ఉపశమనంగా ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఒరిజినల్ రికార్డులతో పారిపోయిన ఘటనలనూ ధర్మాసనం గుర్తుచేసింది. మరోవైపు, ఆరేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రాత్రికి రాత్రే తొలగించవద్దని న్యాయస్థానానికి సీనియర్ అడ్వకేట్ మీనాక్షి అరోరా విజ్ఞప్తి చేశారు.



రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండగా కరెంట్ షాక్- 8 మంది కూలీలు మృతి

రాజస్థాన్:రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఝుంఝునూ జిల్లాలో రోడ్డు నిర్మాణ పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఉదయ్‌పుర్‌వాటి ప్రాంతంలోని ఛాపోలీ గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనకపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, ఛాపోలీ గ్రామంలో స్థానికుల సహకారంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్డు నిర్మాణానికి అవసరమైన కంకరను కలిపేందుకు ప్రత్యేక యంత్రాన్ని ఏర్పాటు చేశారు. కదమ్ కుండ్ వైపు వెళ్లే రహదారిపై పనులు జరుగుతున్న సమయంలో పైన ఉన్న 11 వేల వోల్టుల సామర్థ్యం కలిగిన హైటెన్షన్ విద్యుత్ తీగలకు



యంత్రం తగిలింది. దీంతో ఒక్కసారిగా అందులోకి కరెంట్ ప్రవహించింది. ఆ సమయంలో యంత్రం సమీపంలో పనిచేస్తున్న కార్మికులు విద్యుదాఘాతానికి గురయ్యారు. ప్రమాదం ఎంత వేగంగా జరిగిందంటే, అక్కడున్న వారికి తేరుకునే అవకాశం కూడా లభించలేదు. ఒక్కసారిగా విద్యుత్ ప్రవహించడంతో కార్మికులు కుప్పకూలిపోయారు. వారి ఆర్తనాదాలతో ఘటనాస్థలం విషాద భరితంగా మారింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. కరెంట్? షాక్?కు గురైన వారిని ఆస్పత్రి తరలించారు.ఘటనాస్థలికి కలెక్టర్ గ్రామస్థులు ఫోన్ ద్వారా ప్రమాద సమాచారం అందించారని ఝుంఝునూ జిల్లా కలెక్టర్ అరుణ్ గార్గ్ తెలిపారు. ప్రాథమిక వివరాల ప్రకారం, విద్యుత్ షాక్‌కు గురైన ఐదుగురు కార్మికులు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. మరో ఆరుగురిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా, వారిలో ముగ్గురు చికిత్స పొందుతూ మరణించినట్లు వెల్లడించారు. దీంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరిందని చెప్పారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసిందని పేర్కొన్నారు. ప్రమాదం గురించి తెలియగానే తాను ఘటనా స్థలానికి బయలుదేరినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రమాదంపై స్థానిక ఎమ్మెల్యే భగవానారామ్ సైనీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘటన గురించి సమాచారం అందిన వెంటనే బాధితులను పరామర్శించేందుకు బయలుదేరినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు తక్షణమే అవసరమైన సహాయం అందించాలని, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237